నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప అన్నమయ్య
పేజీలు 8
శనివారం | 21 ఫిబ్రవరి 2026







### మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

## అద్భుతంగా నిర్వహించాం

**-కల్తీ నెయ్యిపై విచారణ చేపట్టాలి,,**

**-శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు తన స్వగృహంలో మాట్లాడుతూ ఈనెల ఎనిమిదో తారీకు నుండి 18వ తారీకు వరకు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయినాయని, దీనికి సహకరించిన అధికారులకు, పోలీసులకు, జిల్లా రెవెన్యూ యంత్రాంగానికి ఇతర వివిధ శాఖల్లో పనిచేసిన వారందరికీ ముఖ్యంగా మీడియా మిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎనిమిదో తారీకు నుండి 18 వ తారీకు వరకు ఆరు లక్షల 96, 996 మంది స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగిందనీ ,కైలాస ద్వారం గుండా నడుచుకుంటూ వచ్చిన భక్తులు ఒక లక్ష 99 వేల 329 మంది రావడం జరిగిందనీ ,శివదీక్ష ఇరుముడి దారణ చేసి వచ్చిన శివ స్వాములు 1,12, 337 మంది స్వామివారిని ఉచిత స్పర్శ దర్శనం చేసుకోవడం జరిగిందన్నారు. ఆలయ ఆధ్వర్యంలో నడిచే అన్న ప్రసాదం కౌంటర్ ద్వారా లక్ష 66,473 మంది స్వామివారి ప్రసాదం స్వీకరించడం జరిగిందనీ,శ్రీశైలంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే శ్రీశైలం లడ్డు ప్రసాదం ఈ సంవత్సరం 36 లక్షలు భక్తులకు విక్రయించడం జరిగిందనీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మిగతా 2లో



## అసాంఘిక కార్యకలాపాలపైన
# కఠినంగా వ్యవహరించాలి

**-జమ్మలమడుగు, పులివెందుల పోలీస్ సబ్-డివిజన్ నేర సమీక్షా సమావేశంలో ఎస్పి దిశా నిర్దేశం**

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :**అసాంఘిక కార్యకలాపాలైన గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్ జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, దాడులు ఉధృతం చేయాలని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. మహిళా భద్రతపై గ్రామాలు, కాలనీలు, పాఠశాలలు, కళాశాలలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశపు హాల్ లో జమ్మలమడుగు, పులివెందుల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో వేరు వేరుగా నేరసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ, స్కూళ్ళు, కాలేజీలలో సోషల్ మీడియా వల్ల మహిళలు, బాలికలకు కలిగే వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు. గస్తీని పెంచాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు తగినచర్యలు తీసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణాన్ని గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, అధిక వేగంతో వెళ్లే వాహనాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల రికార్డులు తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులునమోదు చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వాస్తవాలను నిర్ధారించుకుని నిర్ణీత వ్యవధిలోగా చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారించి గస్తీని పెంచడంతో పాటు గ్రామసభలు, పల్లెనిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.భూ వివాదాలు, ఆర్థికపరమైన అంశాల వలన క్రిమినల్ కేసులు క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల, లీగల్ ప్రొసీజర్ మేరకు కేసు విచారణ త్వరితగతిన నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.గంజాయి, డ్రగ్స్‌పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉక్కుపాదం మోపాలన్నారు. తీవ్రమైన నేరాలు, దొంగతనాల కేసులను సమీక్షించి దర్యాప్తు త్వరితగతిన జరిగేలా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. సోషల్ మీడియాలో మిగతా 2లో

## ఆర్థిక అక్షరాస్యతే నవ సమాజ నిర్మాణానికి పునాది..!

**-మెప్మా ఆధ్వర్యంలో శిక్షణ మరియు అవగాహన సదస్సు..**

**-మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..**

**బద్వేల్ మేజర్ న్యూస్:** నవ సమాజ నిర్మాణంలో ఆర్థిక అక్షరాస్యతే నవ సమాజ నిర్మాణా నికి పునాది అని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో మెప్మా విభాగం శుక్రవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో మున్సిపల్ కమీషనర్ వి.వి. నరసింహ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, సదస్సును ఉద్దేశించి లోతైన విశ్లేషణ చేశారు.సదస్సులో చర్చించిన కీలక అంశాలు: సమగ్ర ఆర్థిక ప్రణాళిక కేవలం సంపాదన మాత్రమే కాకుండా, ఆదాయ–వ్యయాల మధ్య సమతుల్యత పాటిస్తూ భవిష్యత్తు అవసరాలకు పిల్లల చదువులు, అత్యవసర వైద్యంముందస్తుగా ఎలా సిద్ధమవ్వాలో మిగతా 2లో






## దొంగతనం కుట్రను భగ్నం చేసిన పోలీసులు

**-నలుగురు అరెస్టు**

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నగరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం పక్క ప్రణాళికతో ఓ ఇంట్లో దొంగతనానికి సిద్ధమైన నలుగురు వ్యక్తుల కుట్రను భగ్నం చేసి టూ టౌన్ పోలీసులు వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి దొంగతనానికి సిద్ధం చేసిన ఆయుధాలను, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం డిఎస్పి వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన షాకీర్ అలీ, సుభాన్ అలీ, యూసఫ్ అలీ సులేమాన్, నలుగురు ముద్దాయిలలో ఇద్దరు అయిన షాకీర్ అలీ, సుభాన్ అలీ దాదాపు నాలుగు సంవత్సరముల నుండి కడప నగరము అయేషా విధి లో ఇంటిలో నివాసము ఉన్న సయ్యద్ జమీల్ అహ్మద్ , ఇంటర్నేషనల్ కళ్యాణమండపం పక్కన ఉన్న ఐకాన్ స్టైల్ హెయిర్ కటింగ్ సెలూన్ నందు హెయిర్ కటింగ్ మాస్టర్లుగా మిగతా 2లో

## గ్రామకంఠం భూముల రిజిస్ట్రేషన్లు నిలిపివేత

**-నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్**

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు లోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గ్రామ కంఠం పేరుతో జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్లు గత ఐదు రోజులుగా సబ్ రిజిస్టర్ నిలిపివేశారు. కార్యాలయం ఎదుట ఉన్న స్టాంపు రైటర్లు నిలువ దోపిడి అనే కథనంతో నేటి దినపత్రిక సూర్యలో ఈనెల 12వ తేదీన ప్రచురితమైనది ఇతరులా స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ ఇంటి జాగాలు, రూములు, గ్రామ కంఠం పేరుతో రిజిస్టర్లు జరుగాయి. గ్రామకంఠం భూములు గానీ జాగాలు గాని రిజిస్టర్ చేయవచ్చు అనే నిబంధన ఉంది. ఎక్కువ డబ్బులకు ఆశపడినా దస్తావేజు రైటర్లు ఈ పనులను వీఆర్వోలకు పదివేల నుండి 20వేల రూపాయల వరకు మామూలు ఇచ్చి సర్టిఫికెట్లు తీసుకొని రిజిస్టర్ చేయించి అక్రమంగా సంపాదిస్తున్నారు. రిజిస్ట్రేషన్ల నిలపవేతతో పీలేరు లోని అందరూ సూర్య దినపత్రికను ప్రశంసిస్తున్నారు.


కార్యాలయము
పీలేరు, అన్నమయ్య జిల్లా
నిలువు దోపిడి
* పీలేరులో స్టాంప్ రైటర్ల నిలువు దోపిడి

సూర్య www.suryaa.com
YSR KADAPA / ANNAMAYYA
వైఎస్ఆర్ కడప/అన్నమయ్య

## నేటి నుంచి యూరియా పంపిణీ

**మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి**

**కమలాపురం మేజర్ న్యూస్:** శనివారం నుండి మండల పరిధిలోని 5 సచివాలయాల పరిధిలోని రైతు సేవ కేంద్రలలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు శుక్రవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని దేవరాజు పల్లి, కమలాపురం 1, కమలాపురం 2, ఎల్లారెడ్డిపల్లి, మరియు పొడదుర్తి రైతు సేవ కేంద్రాలలో శనివారం ఉదయం 10:00 నుండి యూరియా పంపిణీ జరుగుతుందనరు మన గ్రోమోర్ సెంటర్ నందు 18 టన్నుల యూరియా ఉదయం 10 గంటలకు పంపిణీ జరుగుతుందని తెలిపారు. యూరియా అవసరమైన రైతులు తప్పనిసరిగా ఒరిజినల్ పాస్ బుక్ ఆధార్ కార్డు జిరాక్స్, తమ వెంట తీసుకుని రావాలని తెలిపారు

## బాల్య వివాహాలు చట్ట రిత్యా నేరం : ఎస్సై హారిక



**సిద్ధవటం, మేజర్ న్యూస్:** బాల్యవివాహ విముక్తి ప్రచార రథాన్ని ఎస్సై హారిక ప్రారంభించారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రచార రథాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మండల ఎస్సై హారిక మాట్లాడుతూ ఆడపిల్లలకు బాల్య వయసులో వివాహాలు చేయడం పట్ల చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు మీ పిల్లలను ఉన్నతమైన స్థానానికి వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను చదివించి బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని బాల్య వయసులో వివాహాలు చేయడం పట్ల వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు కమ్యూనిటీ సోషల్ వర్కర్ కీర్తివర్ధన్ మాట్లాడుతూ సిద్ధవటం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించేందుకు ప్రచారం చేస్తున్నామని బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం..!

**గోపవరం మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారులకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ వారివిజ్ఞప్తి శనివారం 21/02/2026 తేదీన శ్రీనివాసపురం సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 2.00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరయం ఉంటుంది అని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌వి.కుల్లాయప్ప మరియు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ టీ. శివకుమార్ విద్యుత్ వినియోగదారులు తెలియచేసారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**చెన్నూరు మేజర్ న్యూస్:**
మండలంలోని 220 కేవీ సబ్ స్టేషన్లలో విద్యుత్ ప్రసారానికి మరమ్మతులు చేయవలసిన ఉన్నందున చెన్నూరు మండలంలోని సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శనివారం వ్యవసాయ పంపు సెట్లు మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్తు శాఖ ఏఈ రామలింగారెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## పిటీయం మోడల్ స్కూల్లో 6వ తరగతి అడ్మిషన్లు

పెద్ద తిప్ప సముద్రం,మేజర్ న్యూస్:మండల కేంద్రం పిటియంలోని (మోడల్) ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు శుక్రవారం ప్రిన్సిపాల్ శివకుమారి తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ 5వ తరగతి పాసైన విద్యార్థులు మాత్రమే అర్హులుగా ఉంటారని ఓసి,బిసి విద్యార్థులు రూ 200, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ 125 చెల్లించి ఈనెల 24 తేదీ నుండి ఆన్ లైన్ లో పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అయితే ఈ విద్యార్థులకు ఏప్రిల్ 12న పరీక్షలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు.



## దొంగతనం కుట్రను భగ్నం చేసిన పోలీసులు

**(మొదటి పేజీ తరువాయి)**పనిచేస్తూ ఉండేవారని అయితే పోయిన సంవత్సరము మార్చి నెలలో, ఓనరు కువైట్ కు వెళ్లిపోవడంతో వారు జల్సాలకు అలవాటు పడి షాపు ఓనర్ ఇంట్లో దొంగతనం చేసేందుకు రెక్కి నిర్వహించారని అన్నారు. ఈ క్రమంలో గురువారం బురకాల ధరించి ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారని అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించడంతో చుట్టుపక్కల వారు వచ్చి వారిని పట్టుకునేందుకు ప్రయత్నించడం అదే సమయంలో విజిబుల్ పోలీసింగ్ చేస్తున్నప్పుడు వారిని పట్టుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతే నవ సమాజ నిర్మాణానికి పునాది..!

**(మొదటి పేజీ తరువాయి)**వివరించారు.బ్యాంకింగ్ ప్రభుత్వ పథకాల అనుసంధానం: మెప్మా ద్వారా అందుతున్న వడ్డీ లేని రుణాలు, 'స్త్రీ నిధి' మరియు ఇతర ప్రభుత్వ రాయితీ పథకాలను మహిళా సంఘాలు ఎలా ఉత్పాదక రంగాల్లో పెట్టుబడిగా పెట్టాలో దిశానిర్దేశం చేశారు. సైబర్ భద్రత ఁ డిజిటల్ అక్షరాస్యత: మారుతున్న కాలంలో నగదు రహిత లావాదేవీలు పెరిగిన నేపథ్యంలో.. ఓటిపి మోసాలు, అనధికారిక లోన్ యాప్స్ మరియు సైబర్ నేరాల పట్ల మహిళలు, సామాన్య ప్రజలు వహించాల్సిన అత్యంత జాగ్రత్తల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. పెట్టుబడి మార్గాలు: చిన్న మొత్తాల పొదుపు మైక్రో సేవింగ్ ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలను ఎలా పొందవచ్చో, పోస్టల్ మరియు బ్యాంకింగ్ రంగాల్లో ఉన్న సురక్షితమైన పెట్టుబడి మార్గాలపై అవగాహన కల్పించారు.సామాజిక బాధ్యత: వార్డు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సెక్రటరీలు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి ఈ ఆర్థిక విజ్ఞానాన్ని చేరవేయాలని, తద్వా రా ఆర్థికంగా వెనుకబడిన కుటుం బాలను ఆదుకోవాలని కమిషనర్ సూచించారు. కమిషనర్ సందేశం:ప్రతి గృహిణి ఒక ఆర్థిక మంత్రిగా మారి, ఇంటి బడ్జెట్‌ను క్రమశిక్షణతో నిర్వహిస్తేనే ఆ కుటుంబం మరియు సమాజం సుభిక్షంగా ఉంటుంది. మెప్మా కల్పిస్తున్న ఈ వేదికను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలి. వాలంటరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (వీడ్స్) వారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్ నరేష్ గారు,మెప్మా సిఎంఎం కళ్యాణ్, సీవో లు గౌరీ, ప్రసన్న,పట్టణ సమైక్య ప్రతినిధులు మరియు మహిళా శక్తి గ్రూపుల సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు.



## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అద్భుతంగా నిర్వహించాం

**(మొదటి పేజీ తరువాయి)** మేరకు చివరి నాలుగు రోజులు 50 గ్రాములు లడ్డును 4 లక్షల మంది భక్తులకు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక రకాల వసతులు కల్పిస్తూ శ్రీశైలం అన్ని వీధులు కూడా శివనామస్మరణతో మారుమోగి అన్ని రకాల స్వామివారి సేవలు కైంకర్యాలు సాయంత్రం పూట జరిగే ఉత్సవాలు అన్నిటిల్లో కూడా లక్షలాదిమంది భక్తులు పాల్గొన్నారు అందరికీ కూడా పేరుపేరున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

**శ్రీశైలంలో జరిగిన కల్తీ నెయ్యి వ్యవహారం పైన రాష్ట్ర ప్రభుత్వం**

**సమగ్ర విచారణ జరిపించాలి**

2023 24 సంవత్సరంలో మే 2023 నుండి మార్చి 2024 వరకు విజయ డైరీ అప్పటివరకు సప్లై చేస్తున్న సంస్థను కాదని నిబంధనలను మార్చి టెండర్లో ట్రేడర్స్ కూడా పాల్గొనవచ్చు అని నిబంధనలు మార్చి ఆనాడు రాజేష్ కార్పొరేషన్ కి ఎలాంటి అనుభవం లేకపోయినా దీని వెనక ఆనాడు జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్ లో ఉన్నటువంటి ఒక మంత్రి, శాసనసభ్యులు రాష్ట్ర స్థాయి అధికారి అందరి హస్తంతో 2,92,845 కేజీల నెయ్యి 549 రూపాయలతో నాడు కొని 16 కోట్ల 0771950 వారికి చెల్లించడం జరిగింది. కావున రాష్ట్ర ముఖ్యమంత్రిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ని డిమాండ్ చేయడం ఏమనగా ఈ కాలంలో జరిగిన కల్తీ వ్యవహారం పైన రాష్ట్రస్థాయిలో ఒక కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## అసాంఘిక కార్యకలాపాలెన కఠినంగా వ్యవహరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**మహిళలు, బాలికలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్.పి ఆదేశించారు.చోరీలు జరగకుండా గస్తీ పెంచాలన్నారు.శక్తి టీముల దే బీట్స్ పర్యవేక్షిస్తూ స్కూళ్ళు, కాలేజీలు, ఆఫీస్ లు, వ్యాపార సముదాయాల వద్ద, నిఘా పెట్టాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా రిసెప్షనిస్ట్ ల ద్వారా మహిళల సమస్యలపై వచ్చే ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. షాపులు, లాడ్జిలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్ మెంట్లు తదితర జన సమ్మర్ధమైన ప్రదేశాల్లో తప్పనిసరిగా సి.సి కెమెరాలు అమర్చుకుని, వాటి పనితీరుపై శ్రద్ధ వహించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు.సమీక్షా సమావేశాల్లో అడిషనల్ ఎస్.పి కె.ప్రకాష్ బాబు , జమ్మలమడుగు డి.ఎస్.పి కె.వెంకటేశ్వర రావు, పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్, జమ్మలమడుగు, పులివెందుల సబ్ డివిజన్ లోని సి.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

## పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో 10 కుటుంబాలు టిడిపిలో చేరిక





**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం బుసిరెడ్డిపల్లి పంచాయతీ సీతారామపురం గ్రామంలో 10 కుటుంబాలు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో వైయస్సార్సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు.గ్రామానికి చెందిన నిమ్మకాయల బాలిరెడ్డి, నిమ్మకాయల రామచంద్రారెడ్డి, నిమ్మకాయల శేషారెడ్డి, నిమ్మకాయల భాస్కర్ రెడ్డి, నిమ్మకాయల మోహన్ రెడ్డి, నిమ్మకాయల సురేష్ రెడ్డి, నిమ్మకాయల గంగాధర్ రెడ్డి, నిమ్మకాయల శేఖర్ రెడ్డి, నిమ్మకాయల చంద్ర రెడ్డి తదితరులు తమ అనుచరులతో కలిసి టిడిపిలో చేరారు.ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, ఉద్యోగస్తులకు మేలు జరగాలంటే అది తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రమణా రెడ్డి మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నేడు భారీ ర్యాలీ



**పీలేరు మేజర్ న్యూస్ :**పీలేరు లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ప్రదర్శనలో బీజిఐ విద్యార్థులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఏపీయూఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. అంబేద్కర్ విగ్రహం నుండి ప్రధాన రహదారి గుండా సాగిన ఈ ర్యాలీ, క్రాస్ రోడ్డులోని గాంధీ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చేసిన దేశభక్తి నినాదాలతో పీలేరు పురవీధులు మారుమోగాయి. భారత మాతాకీ జై అంటూ విద్యార్థులు ఉత్సాహంగా కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ప్రెసిడెంట్ దామోదర్ రాజు, వైస్ ప్రెసిడెంట్ రెడ్డి మోహన్, టౌన్ సెక్రటరీ సన్న మనోజ్, జాయింట్ సెక్రటరీ భరత్ కుమార్ మరియు పూజారి హర్షవర్ధన్ పాల్గొన్నారు. వీరితో పాటు ఏపీయూఎస్ కార్యకర్తలు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిట్స్ అధ్యాపకుడికి సిస్కో ఇన్‌స్ట్రక్టర్ లీడర్‌షిప్ అవార్డు

**- అభినందించిన ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న డాక్టర్ సి.కుమార్ కు ప్రతిష్టాత్మకమైన సిస్కో ఇన్‌స్ట్రక్టర్ లీడర్‌షిప్ అవార్డు – 2026ను అందుకున్నారని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ బెంగళూరులో నిర్వహించిన ఇండియా లీడర్‌షిప్ సమ్మిట్ – 2026 కార్యక్రమంలో సిస్కో సిస్టమ్స్ ఇంక్ వారు ఈ అవార్డును ప్రదానం చేశారు.సిస్కో నెట్‌వర్కింగ్ అకాడమీ ద్వారా లీడ్ ఇన్‌స్ట్రక్టర్‌గా డాక్టర్ సి.కుమార్ మిట్స్ యూనివర్సిటీ నందు నెట్‌వర్కింగ్ మరియు సైబర్ సెక్యూరిటీ రంగాల్లో విద్యార్థులకు విశిష్టమైన శిక్షణ అందిస్తూ అకాడెమిక్ విద్యను పరిశ్రమ అవసరాలతో అనుసంధానం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.ఈ అవార్డు సాధించడం మిట్స్ యూనివర్సిటీకి గర్వకారణమన్నారు.ఈ అవార్డు అందుకున్న డాక్టర్ సి.కుమార్ ను ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ సంజయ్ కుమార్ సి.గౌర్,డాక్టర్ రాజశేఖరన్ మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## చిన్నప్పటి నుంచే సేవాగుణం అలవర్చుకోవాలి

**- ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం**

**వేంపల్లె మేజర్ న్యూస్:**చిన్నప్పటి నుంచే ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ఎంపిపి పాఠశాల హెచ్ఎం మస్తాన్ వలి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్ హాజరై పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ఎన్ఎస్ఎస్ అధికారిణి డా.మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ సమాజాన్ని మెరుగు పర్చడమే కాకుండా, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని సేవాభావం కలిగి ఉండాలి అని కోరారు. వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి, తేజ, లక్ష్మీనరసింహ, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.




## వెంకటేశ్వర స్వామి పటం విసిరేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** శాసనమండలిలో శ్రీ వెంకటేశ్వర స్వామి ని అవమానిస్తూ చిత్రపటాలను విసిరేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన తిరుపతి నుండి చరవాణి తో విలేకరులతో మాట్లాడుతూ పెద్దల సభ అయినటువంటి శాసనమండలి సభలో హిందూ దేవుళ్ళను అవమానించడం లక్ష్యంగా వైసిపి దుష్ట రాజకీయం చేస్తుందన్నారు. వైసిపి శాసనమండలి సభ్యులకు ప్రజాస్వామ్య విలువల ఏమాత్రం విలువ లేకుండా ప్రవర్తిస్తున్నారని హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని కాళ్లకు చెప్పులు వేసుకుని ఒక ప్లే కార్డులు లాగా పట్టుకొని శాసనమండలిలో వైయస్సార్ పార్టీ శాసనమండలి సభ్యులు దుర్మార్గమైన విధానాన్ని పాటించారన్నారు. దీనిని జనసేన పార్టీ పూర్తిగా ఖండిస్తుందన్నారు. కేవలం తమ తప్పులను సమర్థించుకోవడానికి ఎంతకైనా తెగిస్తారు అనేదానికి ఇది ఒక నిదర్శనం అని అన్నారు. కావున వెంకటేశ్వర స్వామి అవమానపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో అవగాహన కార్యక్రమం



**కమలాపురం మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని కోర్టు ఆవరణలో మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి ఎస్ . మధుసూదనరావు హాజరై సామాజిక న్యాయం యొక్క ప్రాముఖ్యతపై మాట్లాడుతూ సామాజిక న్యాయం అంటే కేవలం చట్టపరమైన న్యాయం మాత్రమే కాకుండా, సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన గౌరవం, సమాన హక్కులు మరియు సమాన అవకాశాలు కల్పించడం అని తెలిపారు. కులం, మతం, లింగం, ఆర్థిక స్థితి, సామాజిక స్థానం ఆధారంగా ఎలాంటి వివక్ష ఉండకూడదని స్పష్టం చేశారు.సామాజిక న్యాయం అమలులో ఉన్నప్పుడు మాత్రమే సమాజంలో శాంతి, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం నెలకొంటాయని పేర్కొన్నారు. పేదలు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు సక్రమంగా అందేలా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు.అలాగే ఉచిత న్యాయ సహాయం, మధ్యవర్తిత్వం, లోక్ అదాలత్ వంటి పద్ధతుల ద్వారా సాధారణ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడం లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకొని, అవసరమైనప్పుడు న్యాయ సహాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, మరియు ప్రజలు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 117 మంది నిరుద్యోగులు నియామకం

**-ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి..**







**బద్వేల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ , సీడాప్ మరియు డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ బి వి ఆర్ కళాశాల నందు నిర్వహించిన జాబ్ మేళానునిర్వహించమని డాక్టర్ ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధి గా ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతు జిల్లా లోని నిరుద్యోగ యువత ఎక్కడ జాబ్ మేళాలు నిర్వహించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు . అలాగే ఇలాంటి జాబ్ మేళాలు ప్రతి నెల జిల్లాలోని నియోజక వర్గాలలో జరుగుతుంది అని వివరించారు. ఈ జాబ్ మేళాలు సందర్భంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 16 సంస్థల అధికారులు హాజరయ్యారని ఆయన వివరించారు.మొత్తం 225 మంది అభ్యర్థులు హాజరు కాగా అందులో 117 మంది అభ్యర్థులు వాళ్ళ విద్యా అర్హతను బట్టి పలు రకాల కంపెనీలలో ఉద్యోగాలు పొందాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థల అధికారులు కాలేజీ సిబ్బంది నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్**

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్:** బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని బద్వేలు రోడ్ లో నివాసం ఉంటున్న నాగలూరు వెంకటేశ్ కు చెందిన గుడిసె ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతై నిరాశ్రయులుగా ఉన్న వారిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అగ్నికి ఆహుతి అయిన ఇంటిని సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని బద్వేలు రోడ్ లో బతుకుదెరువు కోసం పొట్ట చేతపట్టుకొని వచ్చి పాములు పట్టుకుంటూ, పాత సామానులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న నాగలూరు వెంకటేశ్ నివాసం ఉంటున్న గుడిసె గురువారం రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై ఇంట్లోని విలువైన సామాను, డబ్బులు, సెల్ ఫోన్ వంటి సామాగ్రి మొత్తం కాలిపోయిందని వారు తెలిపారు. వెంకటేష్ కు భార్యతో పాటు 5గురు పిల్లలు ఉన్నారని వారు తెలిపారు. అగ్నిప్రమాద సమయంలో ఇంట్లో బీరువాలో ఉన్న విలువైన వస్తువులు మరియు ఆటో కంతు కోసం దాచుకున్న 20వేల రూపాయలు మరియు ఫ్రిడ్జ్, కూలర్, వంట సామాగ్రి మొత్తం కూడా అగ్నికి ఆహుతి అయి వెంకటేష్ కుటుంబం నిరాశ్రయులుగా మిగిలారని వారు అన్నారు. జీవనాధారం లేక బతుకుదెరువు కోసం గుడిసెలో నివాసం ఉంటూ పాములు పట్టుకుంటూ, ప్లాస్టిక్ వస్తువులను పాత సామానులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వెంకటేష్ కు చెందిన గుడిసె పూర్తిగా కాలిపోవడంతో కుటుంబం మొత్తం దిక్కు తోచని స్థితిలో అయోమయంలో ఉన్నారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి గురయ్య, సాన గోవిందు, ఎర్రంపల్లి అజయ్, కార్యకర్తలు అరవింద్, గురయ్య లు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం
21 ఫిబ్రవరి 2026

# కూటమి వీరబాదుడు ప్రభుత్వం

■ ఛార్జీలు, పన్నులు పెంచమని హామీ ■ అధికారంలోకి వచ్చాక వీరబాదుడు ■ మాజీ ఎంపీ తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం, వీరబాదుడు ప్రభుత్వంగా తయారు కావడం శోచనీయం అని మాజీ ఎంపీ డా. తులసిరెడ్డి మండి పడ్డారు. శుక్రవారం కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైకాపా దంచుడు ప్రభుత్వంగా తయారైందని, తాము అధికారంలోకి వస్తే ఛార్జీలు, పన్నులు పెంచమని ఇంకా తగ్గిస్తామని ఎన్నికల ముందు టిడిపి కూటమి ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ప్రజలు నమ్మి ఓట్లు



వేశారని, అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం ప్లేట్ ఫిరాయించిందని తులసిరెడ్డి అన్నారు. విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో అదనపు భారం, వాహనాలపై లైఫ్ ట్యాక్స్ పై 10 శాతం రహదారి భద్రతా సెస్సు, మద్యం బాటిల్ పై అదనంగా రూ.10 లు. దీంతో ఏడాదికి రూ.1391 కోట్లు అదనపు భారం, ఏపి లాటరీ ద్వారా రూ.3 వేల కోట్లు, ఆన్లైన్ గేమింగ్ పై పన్ను ద్వారా రూ.1400 కోట్లు, స్థానిక సంస్థల వినోద్ పన్ను రూ. 2300 కోట్లు, ఇలా అనేక రూపాల్లో బాదుడు కార్యక్రమం చేస్తోందని తులసిరెడ్డి తెలిపారు.ఇలాగే కొనసాగితే వచ్చే స్థానిక సంస్థలు, సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా కూటమి ప్రభుత్వానికిబుద్ధిచెబుతారని హెచ్చరించారు.కార్యక్రమంలో విజయభాస్కర్, ప్రసాద్ గౌడ్, అమర్,ఉత్తన్న,రవీంద్రారెడ్డి,వినయ్ పాల్గొన్నారు.

# స్నాతకోత్సవానికి సమాయత్తం అవ్వండి

■ ఇది ప్రతి ఒక్కరి బాధ్యత... విజయవంతం చేయండి ■ విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ విజ్ఞప్తి

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మార్చి నెల 11 వ, తేదీన యోగి వేమన విశ్వ విద్యాలయం స్నాతకోత్సవ ((కాన్వకేషన్)) నిర్వహణ జరగబోతూ ఉన్నదని కావున విశ్వవిద్యాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ దీనిని ఒక బాధ్యతగా భావించి, సహకరించి స్నాతకోత్సవ సభను దిగ్విజయం చేయాలని కోరారు. ఎప్పుడో జరుపు కోవలసిన స్నాతకోత్సవాన్ని కొన్ని అనివార్య కారణాలవల్ల జరుపుకోలేక పోవడం జరిగిందని అందువల్ల మార్చి నెల 11.వ తేదీ, ఒకేసారి11,12,13,14,వ స్నాతకోత్సవాలను నిర్వహించబోతున్నామని, కాన్వకేషన్ నిర్వహణకు సంబంధించి 14 కమిటీల కన్వీనర్లతో సమావేశమై చర్చించటం జరిగిందని వీ.సీ. తెలిపారు. అలాగే రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, ఇతర ప్రముఖులు స్నాతకోత్సవానికి రానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి తక్కువలో ఉన్న సమయాన్ని సమర్థవంతంగావినియోగించుకోవాలనిపేర్కొన్నారు.. కమిటీల వారీగా నిర్వహించాల్సిన పనులపై చర్చించి, సభా వేదికగురించిపలువురి అభిప్రాయాలను తీసుకు



న్నారు.. అందరూ నిత్యం అందుబాటులో ఉండాలని కోరారు.. ఈ సమావేశంలో కుల సచివులు ఆచార్య పి. పద్మ ,, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కెఎస్‌వి కృష్ణారావు, కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఎన్జీవో మహిళా విభాగం చైర్మన్‌గా అరుణా దేవి

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** ఎన్జీఓ హోమ్ లోప్రొద్దుటూరుతాలూకా అధ్యక్షులు జె.రామ సుబ్బయ్య సెక్రెటరీ ఈ. ప్రమీల ఆధ్వర్యంలో ఉమెన్ వింగ్ ఏర్పాటు చేయబడినది. చైర్మన్‌గా అరుణాదేవి, కన్వీనర్‌గా విజయేశ్వరి, ట్రెజరర్‌గా దేవమని, వైస్ చైర్మన్లు దీప్తి , గంగాదేవి, కో-కన్వీనర్లు విజయ, రాజ్యలక్ష్మీ, మెంబర్స్‌గా సుభాషిని, సుమబిందు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు జె.రామసుబ్బయ్య మాట్లాడుతూ ప్రొద్దుటూరు తాలూకా ఎన్జీవో అసోసియేషయన్‌లో ఏ కార్యక్రమం జరిగిన మహిళలు అత్యధికంగా పాల్గొనడం వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వడమైందని తెలిపారు. అలాగేమార్చి 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగాచేస్తున్న పలు రకాల కార్యక్రమములలో అత్యధికంగా మహిళలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. నూతనంగా ఎన్నికైన సభ్యులనుఅధ్యక్షకార్యదర్శులుపూలమాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర



మంలో యన్జిఓస్ కార్యదర్శి ఈ.ప్రమీల కోశాధికారి సి.సదాశివయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ జె. అశోక్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ నాగార్జున, వరప్రసాద్ జాయింట్ సెక్రటరీ నారాయణరాజు, మధుసూదన్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభంజన్ రెడ్డి డిఇసి మెంబర్ నరసింహ సచివాలయ ఉద్యోగుల సెక్రటరీ ఓంకార్ ఆయుష్ మహేశ్వరయ్య పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సిబ్బంది హాజరు కావాలి

– నగర పంచాయతీ కమిషనర్ రామాదేవి స్పష్టం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో నగర పంచాయతీ పరిధిలో ప్రతినెల మూడవ శనివారం నిర్దిష్ట థీంపై (జీరో పేస్ట్ లిట్టేర్ గవర్నెన్స్) స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అందరు పాల్గొనాలని కమిషనర్ రమాదేవి సూచించారు.ఈ సందర్భంగా శుక్రవారం మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రలో సిబ్బంది భాగస్వాములు కావాలని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.దాని ప్రకారం కార్యాలయ సిబ్బంది అందరూ బి.కొత్తకోట నగర పంచాయతి నందు ప్రతి నెల మూడవ శనివారము నిర్దేశిత థీమ్ ల పై (జీరో వెస్ట్ లిట్టేర్ గవర్నెన్స్) స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మాలు కార్యాలయ ప్రాంగణము నందు నిర్వహిం చబడునన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం దేశంలో అత్యంత,పరిశుభ్రత రాష్ట్రంగా మార్చడం,పరిశుభ్రత అండ్అంప్ పారిశుధ్యం, వ్యక్తిగత శుభ్రత, పరిసరాలశుభ్రతమరియు పారిశుధ్య కార్యక్రమ ములు నిర్వహించుట,వ్యర్థ నిర్వహణ : ఘన,ద్రవ, వాయు కాలుష్య నియం త్రణ,వ్యర్థ పదార్థాల పునర్వియోగం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.కావునకార్యాలయం, సచివాలయం, మెప్మ సిబ్బంది అందరూ ప్రతి నెల మూడవ శనివారము ఉదయం 8:30 గంటలకు విధిగా కార్యాలయానికిహాజరుకావాలని ఆమె సూచించారు.

# శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో రక్తదానం శిబిరం

రక్త దానం చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్ లు ప్రధానం




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని సాయి డిగ్రీ కళాశాలలో రక్తదానం బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్ల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సిఐ చంద్రశేఖర్ హాజరయ్యారు. అదేవిధంగా కళాశాలప్రధానోపాధ్యాయులుముత్యాల పెంచలయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ రక్తదానం యొక్క ప్రాముఖ్యతను గురించి క్షుణ్ణంగా వివరించారు.ఈ రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను రక్షించవచ్చని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగాపాల్గొనాలనిఆయనఅందరికీ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మంచి మార్గంలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా కళాశాల తరఫున ఇలాంటి రక్తదాన శిబిరాలను తరచుగా నిర్వహించి సమాజానికి సేవ చేయాలని తెలుపుతూ దాదాపు 80 మంది విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ లను ప్రధానం చేసారు. అనంతరం సిఐ చంద్రశేఖర్‌ను శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు ఆదపాల శివకుమార్, వసంత కుమార్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొని విజయవంతం కావడంతో కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తంచేశారు.



# పరిశోధన డిగ్రీ అవార్డు అందుకున్న వేల్పుల నీరజ



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర శాఖ స్కాలర్ వేల్పుల నీరజకు పరిశోధన డిగ్రీ (పీహెచ్డీ ) అవార్డును ప్రకటించారు. విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య కె.ఎస్.వి.కృష్ణారావు నోటిఫికేషన్ జారీ చేశారు. నీరజా ఫిజిక్స్ ప్రొఫెసర్ వై.పి. వెంకట సుబ్బయ్య పర్యవేక్షణలో " స్టడీస్ ఆన్‌నెక్స్ట్ జనరేషన్ మెటీరియల్స్ : ఎక్స్ప్లోరింగ్ యాంటిమోనీ చాల్కోజినైడ్ (ఎస్‌బి 2 సిహెచ్); సిహెచ్-ఎస్-, ఎస్ఈ అండ్ ఎస్ఎన్ఎస్బి 10521) అబ్జార్బర్ ఫర్ గ్రీన్ ఎనర్జీ ప్రొడక్షన్ అండ్ ఫోటో డిటెక్టర్ అప్లికేషన్స్ " అనే అంశం పైన సిద్ధాంత గ్రంధాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. వైస్ ఛాన్సలర్ ఆధ్వర్యంలో నియమితులైన కమిటీ తీసిస్ ను పరిశీలించి డాక్టరేట్ కు అర్హత ఉన్నట్లు ప్రకటించారు. వైవా వోస్ కమిటీ సిఫార్సుల ఆధారంగా వేల్పుల నీరజకు డాక్టరేట్ ప్రకటించారు. ఈమె రాసిన పరిశోధనవ్యాసాలుపలుజాతీయఅంతర్జాతీయ జర్నల్స్‌లోప్రచురితమయ్యాయి.డాక్టరేట్ అందుకున్న నీరజ ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, కుల సచివులు ఆచార్య పుత్త పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య టి.శ్రీనివాస్,భౌతిక శాస్త్ర శాఖఅధ్యాపకులుస్కాలర్లు , తల్లిదండ్రులు వేల్పుల చంద్రబాబు, వేల్పుల నాగ జ్యోతి అభినందించారు.

# మాజీ సిఎంను మర్యాద పూర్వకంగా కలిసిన వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు వైస్ఎంపిపి , స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి ధ్వజారెడ్డి గురువారం సాయంత్రం తాడేపల్లి లోని వైఎస్ఆర్సీపీ అధినేత , వైఎస్ఆర్సిపి పార్టీ చీఫ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు.అనంతరం తనకు స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ను నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి నూతన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి ధ్వజారెడ్డితో పాటు రైల్వేకోడూరుకి చెందిన కరాటి ఆంధ్ర గోల్డ్‌మెడలిస్ట్ పొట్టిపాటి హేమంత్ కుమార్ రెడ్డి , పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

**వేముల మేజర్‌న్యూస్:** వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనూ వి.కొత్తపల్లె గ్రామము లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున "ఫ్రైడే - డ్రైడే" కార్యక్రమము నిర్వహించి నిల్వ నీటిలో లార్వా నిర్మూలన కొరకు అబేట్ పిచికారి చేసి, ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రజలకు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వలు ఉండకుండా చూసుకోవడం, దోమల పెరుగుదల నివారణకు పాటించవలసిన చర్యల గురించి,వివరించి ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి, నీటి నిల్వలను ఖాళీ చేసి, దోమల పెరుగుదలను అరికట్టాలని, రాత్రి పూట తప్పని సరిగా దోమతెరాలు వాడాలి అని దోమలు మంచి నీటిలోనే గుడ్లు పెడతాయి అని, డెంగ్యూ దోమ పగటిపూటనే కూడుతాయి అని సిద్దయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రమేష్ ఆరోగ్య కార్యకర్త శ్రీనివాసులు ఆశా కార్యకర్త నాగలక్ష్మి పాల్గొన్నారు.



# ఇష్టారాజ్యంగా రోడ్లపై వాహనాలు నిలిపితే చర్యలు..సీఐ వెంకటేశులు



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లపై నడుచుకుంటూ వెళుతూ ట్రాఫిక్ పరిస్థితులను అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు డిఎస్పి మహేంద్ర సూచన మేరకు సీఐ వెంకటేశులు ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ ప్రధాన రద్దీ ప్రాంతాలైన రైల్వే స్టేషన్ సెంటర్, బస్టాండ్ ప్రాంతాలను ఆయన పర్యవేక్షించారు. ఫుట్ పాత్ పై వ్యాపారులను సైతం ఆరా తీశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై ఆయన పోలీస్ సూచనలు జారీ చేశారు. ఇష్టారాజ్యంగా రోడ్లపై మోటారు సైకిళ్లు పెట్టడం, వ్యాపారాలు సాగిస్తే తీవ్ర ఇబ్బందులు తప్పవనే హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు భద్రతా భావం పెంపొందించటం, అసాంఘిక కార్యకలాపాలనుఅరికట్టేందుకు ప్రత్యేకంగా పోలీస్ ఫుట్పెట్రోలింగ్చేపట్టినట్లుచెప్పారు. రద్దీ ప్రాంతాలు, స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్లు వంటి ప్రాంతాల్లోనూ నిఘా మరింత పెంచుతామని స్పష్టంచేశారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వాహనాలు తనిఖీచేసిరికార్డులను పరిశీలించారు. పోలీస్ ఫుట్పెట్రోలింగ్ లో ఎస్సై ప్రతాప్, పోలీస్ సిబ్బంది మనోహర్, రమణ, నరసింహులు, ఉన్నారు.



# వైయస్సార్ సిపి ఆర్టిఐ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.వి సుబ్బారెడ్డిని పరామర్శించిన రెడ్యం

**చాపాడు మేజర్ న్యూస్ :** చాపాడు మండలం, పడమర అనంతపురం గ్రామానికి చెందిన వైఎస్ ఆర్సిపి ఆర్టిఐ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సివి సుబ్బారెడ్డికి హైదరాబాద్ నగరంలోని సిటీ న్యూరో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో స్టంట్ వేయడంతో పాటు కాలుకు ఫ్రాక్చర్ అయినందున డాక్టర్ లు చికిత్స చేశారు. అనంతరం వారి స్వగృహం పడమర అనంత పురంకు రావడం జరిగింది. వైఎస్



ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి శుక్రవారంసాయంత్రంసి.విసుబ్బారెడ్డి స్వగృహం లో ఆయనను పరామర్శించి జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరితగతిన కోలుకొని జనజీవన స్రవంతిలోనికి రావాలని రెడ్యంఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస ఆర్సిపి బీసీ విభాగం జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడుయాదవ్, సోమాపురం సర్పంచ్ ఎర్రగుడి శ్రీనివాసుల రెడ్డి , చియ్యపాడు- 2 మాజీ ఎంపీటీసీ దాసరి మహేష్ యాదవ్, వైయస్సార్సీపి దళిత నేత పల్లవోలు శశి కుమార్ పాల్గొన్నారు.

# లావణ్యకు హోమియోపతి డాక్టర్ పట్టా ప్రధానం



**నందలూరు మేజర్న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి గ్రామం కు చెందిన సాయి దర్శిని (మోడపోతుల లావణ్య ) కు హోమియోపతి డాక్టర్ పట్టా ప్రదానం జరిగింది. పుత్తూరు కేకేసి కళాశాలలో హోమియోపతి విద్య తొలి బ్యాచ్ పూర్తి చేసుకున్న క్రమంలో బుధవారం రాత్రి హోమియోపతి డాక్టర్ పట్టాను ఆమె అందుకుంది పట్టా ప్రధాన తిరుపతి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రభు కేకేసి చైర్మన్ డాక్టర్ శరవన్ వైస్ చైర్మన్ నరసింహారావు మం జుల రవి శేఖర్ వైష్ణవి సలహాదారులు దామోదరం హరినాథ శెట్టి పాల్గొన్నారు కాగా రాజంపేట సీనియర్ జర్నలిస్టుల రామ్మోహన్ జానకి దం పతులకు పెద్ద కుమార్తె కావడం గమనార్హం. నాగిరెడ్డిపల్లి అర్బన్ లోని శ్రీ అన్నమాచార్య కాలేజీ వరకు విద్యను అభ్యసించారు అనంతరం విజ యవాడ శ్రీ చైతన్య ఇంటర్మీడియేట్ అభ్యసించారు కన్వీనర్ కోటాలో కేకేసి కళాశాలలో హోమి యోపతి డాక్టర్ పూర్తి చేసి ప్రతిభ చాటుకున్న వారి స్థానంలో చోటు సంపాదించుకుంది . మం డలంలో హోమియోపతి విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థిగా రాణించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈమె భర్త రాయవరం కేలి కృష్ణ కడప కోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా హోమియోపతి విద్యలో రాణించిన లావణ్య మాట్లాడుతూ హోమి యోపతి వైద్యం ద్వారా పేద రోగులకు వైద్యం అందించాలని లక్ష్యంతోనే తాను హోమియోపతి విద్యను అభ్యసించినట్లు వెల్లడించారు

# సీఆర్పీలకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన శిక్షణ



**కడప టౌన్, మేజర్న్యూస్ :** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సీఆర్పీలకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ రామసుధ ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ వ్యయంతో ఆరోగ్యకరమైన మరియు నాణ్యమైన పంటలను సాగు చేయవచ్చని తెలిపారు. సహజ వనరులను వినియోగిస్తూ భూమి సారాన్ని పరిరక్షించడం, సాగు ఖర్చులను తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రకృతి వ్యవసాయం ప్రధాన లక్ష్యమని వివరించారు. బీఆర్సీ సెంటర్ ద్వారా రైతులకు అందిస్తున్న సాంకేతికసహాయం, శిక్షణలు, మార్గదర్శక సేవలను కూడా ఆమె వివరించారు. పోషకాహార భద్రత కోసం ప్రతి కుటుంబం కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలనిసూచించారు. ఈకార్యక్రమంలో ఏపీఎం అపర్ణ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, సీసీలు, వీఓ లీడర్లు పాల్గొనగా, సీఆర్పీలు చురుకుగా పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు.



# ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రీయ సలహా సంఘం సమావేశం




**– విస్తరణ సేవలను మరింత విస్తృతం చేయడమే లక్ష్యం**

**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రం లో శుక్రవారం శాస్త్రీయ సలహా సంఘ సమావేశం మరియు ఏరువాక కేంద్రం జిల్లా స్థాయి సమన్వయ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డా. జి. శివ నారాయణ, విస్తరణ సంచాలకులు, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 202526 సంవత్సరంలో కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగం, సస్యరక్షణ, ఉద్యానవనం, పశువిజ్ఞానం, సామాజిక విజ్ఞానం తదితర విభాగాల్లో చేపట్టిన కార్యక్రమాలు, అలాగే ఏరువాక కేంద్రం నిర్వహించిన సాంకేతికత మరియు విస్తరణ కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించామనితెలిపారు. రాబోయే సంవత్సరానికి చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికలపై కూడా విస్తృతంగాచర్చించినట్లుచెప్పారు. పరిశోధన ఫలితాలను రైతులకు సమర్థవంతంగా చేరవేయడం కృషి విజ్ఞాన కేంద్రం మరియు ఏరువాక కేంద్రాల ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాల స్థాయిలోనే పంటల పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడి, అధిక ఆదాయం ఇచ్చే పంటలను ప్రోత్సహించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచి, ఖర్చులనుతగ్గించే పద్ధతులను విస్తరించాలని అన్నారు. గ్రామస్థాయిలోనే విత్తనోత్పత్తి, పచ్చి ఎరువులు, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల తయారీ ద్వారా రైతులు స్వయం సమృద్ధి సాధించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో సహ పరిశోధన సంచాలకులు డా. వి. సుమతి మాట్లాడుతూ జిల్లాలో వేరుశనగఇతర పంటల విస్తీర్ణం తగ్గుతున్న నేపథ్యంలో పంట వైవిధ్యకరణకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పంట కోత అనంతర నిర్వహణ, యంత్రీకరణ, కూలీల కొరత, మార్కెటింగ్విలువ జోడింపు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. సమావేశంలోకేవీకే ఏరువాక కేంద్రాల శాస్త్రవేత్తలు గత ఏడాది పరిశోధన, విస్తరణ పురోగతిని వివరించడంతో పాటు రాబోయే సంవత్సరానికి కార్యాచరణ ప్రణా ళికలను సమర్పించారు. జిల్లాకు చెందినవ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలురైతులుపాల్గొనికార్యాచరణ ప్రణాళికలను మరింత పటిష్టంగా అమలు చేయడానికి సూచనలు అందించారు. వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి రైతుల అభ్యున్నతికి, జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.



# టూరిజం శాఖ మంత్రినీ కలిసిన ఎద్దల సాగర్



**నందలూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ మంత్రి కుందుల దుర్గేష్ని రాజంపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎద్దల విజయసాగర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా రాజంపేట నందలూరు పరిసర ప్రాంతాల్లో టూరిజం సంబంధించిన అభివృద్ధి చేయాలని ఆయనను కోరామని తెలిపారు నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయంనకు జిల్లావాసులుకాకుండాఇతరజిల్లాలనుంచి కూడా రావడం జరుగుతుంది. అందుకు అనుగుణంగా దేవాదాయ శాఖతో ఆనసందానం చేస్తూ భక్తుల సౌకర్యార్థం టూరిజం అభివృద్ధి చేయాలని కోరామన్నారు అనంతరం అహోబిలం శ్రీనరసింహ స్వామి ఆలయం క్యాలెండర్ను మంత్రి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రామచంద్రారావు , శెట్టి విజయ్ కుమార్, నంద్యాల ల సీనియర్ లాయర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# 15 తులాలు బంగారు చోరీ

**పులివెందుల మేజర్న్యూస్:** పులివెందుల పట్టణంలోని పూలంగల్ల దగ్గర ఉన్న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం పక్కన ఉన్న బస్ స్టాప్ లో భారతి అనే మహిళ బస్సు ఎక్కుతుండగా బ్యాగులో ఉన్న 15 తులాల బంగారం అపహరించినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి వేంపల్లి కి చెందిన భారతి అనే మహిళ వివాహ వేడుకలకు పులివెందులకు వచ్చి తిరిగి సొంత గ్రామమైన వేంపల్లి కు వెళ్లేందుకు బస్ స్టాప్ లో నిలిచి ఉంది. వేంపల్లి బస్సు ఎక్కేటప్పుడు రద్దీగా ఎక్కువ ఉండడంతో వెనుక వైపు నుంచి బ్యాగు కట్ చేసి అందులోని 15 తులాలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని బాధితురాలు భారతి పోలీసులుకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక



**సంబేపల్లి మేజర్న్యూస్ :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలి వక్తలి పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ తెలిపారు. శుక్రవారం సంబేపల్లి లో జరిగిన మండల స్థాయి పోటీలలో మౌనిక, లావణ్య, కుమార్ లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచినట్లు తెలిపారు. మండల స్థాయిలో విజేతలైన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుమాట్లాడుతూవిద్యార్థులలోని ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు చాలా ఉపయోగపడతాయన్నారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులుప్రధానంచేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య ,విజయ భాస్కర్,చంద్రశేఖర్ రాజు,రెడ్డి శేఖర్,గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన రథం

**– రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**– ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు**




**ఒంటిమిట్ట, మేజర్న్యూస్;** మండల కేంద్రమైన ఒంటిమిట్టలో బాల్య వివాహల పైన అవగాహన రథం రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల అవగాహన గురించి బాల్యవివాహా విముక్తి రథంను ఒంటిమిట్ట మండలంలో ఎస్ఐ జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా జెడ్ పి హైస్కూల్ రాచపల్లి హెడ్ మాస్టర్ పాల్గొని వారి సంతకాలు చేసి ప్రోత్సహించారు. మండలంలోని నరవకటిపల్లి,సాలాబాద్,రచపల్లి, గ్రామాలలో ప్రచరారథం సాగింది, ఈ కార్యక్రమం లో సంస్థ ప్రతినిధులుఈ కౌన్సిలర్ వాణీ మరియు సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలు కీర్తివర్ధన్ ప్రచార రథసారథి ప్రసాద్ వున్నారు.

## దోబీఘాట్ తాళాలు తెరిపించిన తహసీల్దార్ గంగయ్య



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండలం కొత్తపల్లి పంచాయతీ లో తాళాలు వేసిన ధోబి ఘాటును శుక్రవారం ప్రొద్దుటూరు తహసిల్దార్ గంగయ్య దగ్గరుండి తాళాలు తెరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ స్థలంలో ఫెన్సింగ్ వేసుకోవడానికి మాత్రమే అనుమతి అని, ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేయడానికి అనుమతి లేదని వివరించారు. బీసీ వెల్ఫేర్ నిధులతో అవసరమైన నిర్మాణాలకు ప్రపోజల్స్ పంపిస్తామని రజక సంఘం నాయకులకు తహసీల్దార్ తెలిపారు. ఈ గేట్ కు తాళాలు ఏర్పాటు చేసి వినియోగించుకోవాలని సూచించారు. ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా చూడాలని రజక సంఘం వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

■ నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ ■ డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రవి వెల్లడి

**మదనపల్లె ,మేజర్‌న్యూస్ :** ఫిబ్రవరి 23వ తేదీ (సోమవారం) నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డిఐఈఓ) రవి తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 28,550 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్నారని చెప్పారు. వీరిలో 14,607 మంది ఫస్టియర్, 13,943 సెకండియర్ విద్యార్థులకు పరీక్షలకు హాజరు కాన్నారని ప్రకటించారు.జిల్లావ్యాప్తంగా 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని,700 మంది ఇన్విజిలేటర్లు,127 మంది ఛీఫ్ సూపరింటెండెంట్ లు,డీఓ,కస్టోడియన్లను ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే చేరుకోవాలని,9 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందన్నారు.నిమిషం ఆలస్యమైన పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరగదని తెలిపారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని కావున వీటిని విద్యార్థులు గుర్తించుకొని హాల్ టికెట్లతో పాటు తప్పనిసరిగా ఎగ్జామ్స్ సెంటరుకు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ సెంటర్లకు దుకాణాలకు అనుమతి లేదన్నారు.పరీక్షలు సజావుగా సాగేలా షాపు నిర్వాహకులు అధికారులకు సహకరించి పరీక్షా సమయంలో షాపులను మూసివేయాలని సూచించారు.ప్రైవేటు కళాశాలలో ఎవరైనా హాల్ టికెట్ల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫీజు బకాయిలు లేదాకాలేజీలోఏవైనా ఇబ్బందులు ఉన్న విద్యార్థులు నేరుగా నెట్ సెంటర్ నుంచి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొనిపరీక్షకు హాజరు కావచ్చని తెలియజేశారు.



**పోలీస్ స్టేషన్ చేరుకున్న ప్రశ్నపత్రాలు :** మదనపల్లె పట్టణంలో సోమవారం నుంచి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు ప్రశ్నాపత్రాలు శుక్రవారం పోలీస్ స్టేషనుకు చేరుకున్నాయి.సెట్ 1 పత్రాలుగురువారంచేరుకోగా,సెట్ 2,3 ప్రశ్నాపత్రాలుశుక్రవారంచేరుకున్నాయి.వీటిని కస్టోడియన్లుసేగురెడ్డెప్పరెడ్డి,వెంకటరమణపోలీస్ కస్టడీలో భద్రపరిచారు.పరీక్ష సమయానికి వీటినిపోలీస్ బందోబస్తునడుమఆయాసెంటర్లకు తరలించనున్నారు.

## మామిడి తోటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి రెడ్డయ్య



**పెండ్లిమర్రి మేజర్ న్యూస్ :** మండలంలోని నంది మండలం కొత్త గంగిరెడ్డి పల్లి గ్రామాల పరిధిలోని మామిడి తోటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి రెడ్డయ్య రైతులతో మాట్లాడుతూ తేనె మంచు పురుగు నల్ల తామర పురుగుకు చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులను అలాగే మామిడిలో కాయలునిమ్మకాయ సైజులో ఫ్రూట్ కవర్లు కట్టడం వల్ల ప్రధానంగా నాణ్యత దిగుబడి పెరిగి మంచి ఆదాయం వస్తుందని దీనికి ఉద్యాన శాఖ ద్వారా 50 శాతం సబ్సిడీ చొప్పున ఒక హెక్టార్ కు 15000 రూపాయలు, 15 వేల కవర్లు చొప్పున రెండు హెక్టార్ల వరకు వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో వి.హెచ్ఏ. సురేష్ రైతులు పాల్గొన్నారు.

## తుమ్మల పల్లెలో ఘర్షణ



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామంలో బావికి సంబంధించిన స్థలం విషయంపై సంగటి గంగాధర్ రెడ్డి తుమ్మల గంగాధర్ రెడ్డిలు ఘర్షణ పడ్డారు. హైవే రోడ్డు వెడల్పులో భాగంగా తుమ్మలపల్లి గ్రామంలో బావికి సంబంధించిన స్థలం విషయం పైన గొడవ పడ్డారు. సంబంధిత రెవెన్యూ శాఖ సంబంధించిన అధికారులు గ్రామానికి వెళ్లి సర్వే చేస్తుండగా అధికారులు ముందరే గొడవ పడడంతో ఇరువురికి గాయాలయ్యాయి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గంగాధర్ రెడ్డిని మండల ఉపాధ్యక్షుడు హాజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషాలు పరామర్శించారు. పార్టీ కోసం పనిచేసే వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు భరోసా కల్పించారు

## మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం లక్ష్యం



**పులివెందుల మేజర్‌న్యూస్:** మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె ఈ కొత్తపల్లి గ్రామాలలో ఎస్ ఎస్ జి మెంబర్ ఇన్కమ్ సర్వేనందు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు సందర్భంగా మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా ఎస్ ఎస్ జి సభ్యుల యొక్క జీవనోపాదం గుర్తించి వారి యొక్క ఆదాయ వెయ్యాలను విశ్లేషించి జీవనోపాధి మెరుగుదల కోసం కావాల్సిన ఆర్థిక సహాయం. నైపుణ్యతల మార్కెటింగ్ వంటి అంశాలలో తోపాటు తోడ్పాటు అందించి ప్రతి కుటుంబానికి ఒక మంచిపారిశ్రామికవ్యాపారవేత్తలుగా వన్ ఫ్యామిలీగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి ఆశయ సాధన కోసం ఈ సర్వే చేపడుతున్నట్లు ఆమె తెలిపారు కార్యక్రమంలో ఏబీఎంలు గుర్రాజ్ సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఎఫ్ వార్షికోత్సవ వేడుకలు

కడప జిల్లా ఎన్టీ ఎఫ్ అధ్యక్షులు గంగాధర్

**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ఈనెల 24న విజయవాడలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ 10 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కడప జిల్లా ఎన్ టి ఎఫ్ అధ్యక్షులు కాలంగిరి గంగాధర్ పేర్కొన్నారు. నగరంలోని ఎన్ టి ఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ పదవ వార్షికోత్సవ వేడుకలకు ఎన్‌టిఎఫ్ రాష్ట్ర నాయకులు, సామాజిక కార్యకర్తలు, గిరిజన హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రముఖులు విచ్చేస్తారని, గిరిజనుల అభివృద్ధి, విద్య, ఉపాధి, హక్కుల పరిరక్షణ అంశాలపై చర్చించడంతోపాటు ముఖ్య నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. కడప జిల్లాలోని గిరిజన సోదరులు, సోదరీమణులు భారీ సంఖ్యలో తరలివచ్చి, వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మానవత విలువలకు దర్పణం రంజాన్

– రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వెల్లడి

**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** పవిత్రమైన రంజాన్ మాసం మానవతా విలువలకు దర్పణం పడుతుందని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. శుక్రవారం పీలేరు నియోజకవర్గ మైనారిటీ నాయకులు తిరుపతిలోని స్వగృహంలో ఆయనను కలిసి రుమాలు,టోపీలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మైనారిటీ నాయకులతో మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలు నియమ నిష్ఠలతో ఆచరించే రంజాన్ మాసం పుణ్య ఫలాల సమాహారమని,ఈ మాసంలో కఠోరమైన ఉపవాసాలు, భక్తిశ్రద్ధలతో తరావీహ్ నమాజ్,జకాత్,ఫిత్రా దానాలు,ఇత్యాది పుణ్య కార్యాలను ఆచరించడం వలన సమాజంలో ప్రత్యేకమైన ధార్మిక శోభ సంతరించుకుంటుందన్నారు.ఉపవాసాలను ఆచరించడం వలన పేదల ఆకలి బాధలు తెలుస్తాయని, సామూహిక సహరి,ఇఫ్తారీ కార్యక్రమాలతో సేవాభావం అలవడుతుందన్నారు. సమాజంలో



శాంతి,సామరస్యాలను,నైతిక విలువలను పెంపొందించేందుకు రంజాన్ మాసం ఎంతో ఉపక్రమిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,వైసీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షుడు ఆబీద్,కలికిరి మండలప్రధానకార్యదర్శిఇష్తియాక్అహ్మద్, మైనారిటీ నాయకులు అమీన్ పీర్,జాకీర్ పాల్గొన్నారు.

## పుల్లంపేట పీహెచ్‌సీకి ఎస్‌బీఐ సిఎస్ఆర్ ద్వారా వైద్య పరికరాలు అందజేత

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ పాన్ ఇండియా సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అవేర్ గ్రూప్‌తో కలిసి పుల్లంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పలు వైద్య పరికరాలను అందజేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎస్.మనోజ్ చంద్ర మాట్లాడుతూ ఎస్‌బీఐ అవేర్ గ్రూప్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ వారి సేవా కార్యక్రమాలను అభినందించారు.కార్యక్రమంలో ఎస్‌బీఐ లోకల్ మేనేజర్ డి. బుజ్జి బాబు, పీహెచ్‌సీ సిబ్బంది, ప్రసన్నకుమార్ .కళావతి పాల్గొన్నారు.



## ఉపవాసం ఉన్న పేదలకు అన్నదానం చేస్తున్న షఫీ ఉల్లాసాహెబ్

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన పారిశ్రామికవేత రియల్ ఎస్టేట్ వ్యాపారి షేక్ షఫీ ఉల్లాసాహెబ్ రంజాన్ నెలలో ఆర్థిక స్తోమత లేక ప్రతి దినము ఉపవాసము ఉంటున్న పేద ముస్లింలకు అక్కా మసీదులో షెహరి చేసుకునే వారికి పుష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్నారు ఇతను గత 30 సంవత్సరాలుగా పీలేరులోని కలికిరి మండలం గడి గ్రామంలో ఉన్న జామియా మసీద్ లోను అన్నదానం చేస్తున్నారు. షఫీ ఉల్లా వృత్తిరీత్యా పీలేరు నియోజకవర్గంలో గడి గ్రామంలో కంకర ఫ్యాక్టరీని నడుపుతూ పదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. వృత్తి రీత్యా వచ్చే ఆదాయంలో పేదలకు 50 శాతం ఖర్చు చేస్తున్నారు అంతేకాకుండా ముస్లిం మగ బిడ్డలకు ప్రతి సంవత్సరం మే నెలలో ఉచితంగా ఖత్న (ఒడుగులు) చేస్తుంటారు.ఆ చిన్న బిడ్డలకు పదహైదు( 15) రోజులకు సరిపడే గోధుమపిండి, బియ్యం,నెయ్యి,చెక్కెర, వంటి నిత్యవసర సరుకులను కిట్లలో వేసి ఉచితంగా సరఫరా చేస్తుంటారు పీలేరులోను, గడిగ్రామంలోనూభూస్వాములు కోటీ



శ్వరులైన మైనారిటీలు ఉన్నారు. అయినను ఏమీ చేయటం లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూనే పేదవారైనాఅర్హులకు మతంతోపనిలేకుండా సుమారు 300మందికి ఇంటి నివాసస్థలాలుఇచ్చారు. పునాదులువేసుకునుటకుఆర్థికసహాయం చేస్తున్నారు.

# ప్రజలకు హైవే సమస్యను పరిష్కరించండి

– ఎంపీ మిథున్ రెడ్డికి వైసిపి నాయకులు వినతి



**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి ప్రజలకు హైవే సమస్యల నుండి ఉపశమనం కలిగించాలని ఎంపీ మిథున్ రెడ్డికి కలికిరి వైఎస్ఆర్సిపి నాయకులు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం వారు తిరుపతిలోని ఎంపీ కార్యాలయానికి వెళ్లి తిరుపతి–అనంతపూర్ హైవే వల్ల కలికిరి ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి ఆయనకు వివరించారు. రహదారి నిర్మాణంలోని లోపాలను వైఫల్యాలను సరిదిద్ది కలికిరి ప్రజలకు రహదారి లోకి వెళ్లడానికి రావడానికి తగు సౌకర్యం కల్పించాలని, సైనిక్ స్కూల్ సమీపంలోని అతిపెద్ద ఫ్లైఓవర్ కు అటు ఇటు రెండు వైపులా రావడానికి, వెళ్ళడానికి ఎలాంటి అప్రోచ్ పాసెజీలు లింక్ రోడ్లు లేకపోవడంతో రహదారి సేవలను కలికిరి ప్రజలు ఉపయోగించుకోలేక పోవడంతో పాటు పలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నదని, దీంతో కలికిరి బస్టాండ్ కు వచ్చే ఆర్టీసీ బస్సులు సైతం హైవే నుంచి అప్రోచ్ రోడ్డు లేకపోవడం వలన డైరెక్ట్ గా మదనపల్లికి వెళ్ళిపోతున్నాయని దాంతో పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ప్రజలకు పూర్తిగా దూరమవుతున్నదని, వీటితోపాటు రాయదుర్గం, అనంతపురం, కదిరి, హిందూపూర్, పుట్టపర్తి, కళ్యాణదుర్గం,రాయదుర్గం,ఉరవకొండ, మంత్రాలయం వంటి అంతర రాష్ట్ర సర్వీసులు కూడా కలికిరి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయని అన్నారు. కలికిరి సైనిక్ స్కూల్ వద్ద ఉన్న ఫ్లైఓవర్కు అటు ఇటు వైపు ఎంట్రీ ఎగ్జిట్ పాసెజీలు ఏర్పాటు చేస్తే ఆర్టీసీ బస్సులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంపై హైవే అథారిటీ వారితో మాట్లాడి కచ్చితంగా ఈ సమస్య ను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కలికిరి మండల ఉపాధ్యక్షులు వేంపల్లి బావాజీ మండల ప్రధాన కార్యదర్శి శివయోగ జగన్నాథ్ కుమార్ దూదేకుల సంఘం మండల అధ్యక్షులు సరస పల్లి నజీర్ భాష కలికిరి గ్రామపంచాయతీ వార్డు మెంబర్ సయ్యద్ బాషా మైనారిటీ నాయకులు షేక్ సౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం




**పెనగలూరు మేజర్‌న్యూస్ :** జనసేన సభ్యత నమోదు కార్యక్రమం ఒక పండగవాతావరణంలో ప్రారంభించేలా అధిష్టాన ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేసుకుని రైల్వేకోడూరు నియోజకవర్గం లో 5 మండలాల వారీగా ప్రతి ఒక్క కార్యకర్త ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరి చేత సభ్యత్వ నమోదు చేయించాలని ఎర్రం శెట్టి హరి రాయల్ కోరారు

# జొన్న చొప్పకట్టలు అగికి దగ్ధం



**రాజుపాళెం,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెంగలాయపల్లె గ్రామ పొలంలో శుక్రవారం మధ్యాహ్నం సమ యంలో జొన్న చొప్ప కట్టలు అగ్ని ప్రమాదానికి గురి కావడంతో మంటలు నివారించినట్లు ప్రొద్దుటూరు అగ్నిమాపక సహాయ అధికారి పాలగిరి బసివి రెడ్డి తెలిపారు సమాచారం తెలుసుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడం జరిగిందన్నారు సుమారు రెండు ఎకరాల్లోని జొన్న చొప్పకట్టలు ఈ అగ్ని ప్రమాదానికి గురై సంబంధిత రైతుకు నష్టం జరిగిందన్నారు

# హౌస్ హోల్డ్ సర్వే నిష్పక్షపాతంగా చేయండి

ఎంపీడీవో బాపూజీ పట్నాయక్



**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగులు హౌస్ హోల్డ్ సర్వే వేగవంతం చేయడానికి కృషి చేయాలని ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని గుండ్లపల్లి పంచాయతీలో సుడిగాలి పర్యటన చేసి సచివాలయ సిబ్బంది చేపట్టిన హౌస్ హోల్డ్ సర్వేపై ఆరా తీశారు. హౌస్ హోల్డ్ సర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలని ప్రతి కుటుంబాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఇప్పటికీ మండలంలో 69 శాతం సర్వే పూర్తయిందని త్వరలో హౌస్ హోల్డ్ సర్వే పూర్తి చేయడానికి సచివాలయ ఉద్యోగులను పరుగులు పెట్టిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో మారుతి కుమార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వాహదారులు నిబంధనలు పాటించాలి

సిద్దవటం ఎస్సై హారిక

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** వాహదారులు నిబంధనలు పాటించాలని సిద్దవటం ఎస్సై హారిక హెచ్చరించారు. సిద్దవటం శివారులోని కమ్మపాలెం సమీపంలో ఉన్న అటవీశాఖ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం సాయంత్రం ఎస్సై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి ఒక్క వాహన దారునికి లైసెన్స్ తప్పనిసరి అని సంబంధిత వాహనానికి ఆర్సీ తప్పకుండా ఉండాలన్నారు. కార్లలో వెళ్లే వారుతప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని లేకుంటే జరిమానా తప్పదన్నారు. అనంతరం హెల్మెట్, రికార్డులు లేని వాహన దారులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.



# నేడు ఈ మూడు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం

విద్యుత్ డిఈఈ కుళాయప్ప – విద్యుత్ ఏఈఈ రవిశంకర్



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వ్యవసాయ రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించడంలో భాగంగా నేడు 3వ శనివారం మూడు సబ్ స్టేషన్లపరిధిలో విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ డిఈఈ కుళాయప్ప, మఠం విద్యుత్ ఏఈఈ రవిశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు.మల్లెపల్లె సబ్‌స్టేషన్, బ్రహ్మంగారిమఠం సబ్ స్టేషన్, చౌదరివారిపల్లె సబ్‌స్టేషన్‌పరిధిలోని గ్రామాలలోనాణ్యమైన విద్యుత్ అందించడానికి ఉదయం 8.30 గంటలనుండిమధ్యాహ్నం 12:30వరకువిద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుపేర్కొన్నారు. రైతులతోపాటువివిధశాఖల విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ అంతరాయానికి సహక రించగలరని వారు పేర్కొన్నారు.

# పదోతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

▪ యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెరుకూరు శ్రీనివాసులు ▪ సొంత నిధులతో పెన్సిల్, పెన్నులు పంపిణీ

**వేంపల్లె మేజర్‌న్యూస్:** పదోతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెరుకూరు శ్రీనివాసులు ఆకాంక్షించారు. శుక్రవారం పదోతరగతి విద్యార్థినిలకు తన సొంత నిధులతో పెన్సిల్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినిలతో మాట్లాడుతూ పరీక్షలకు సమయం దగ్గర పడుతోందని, ఏమాత్రం సమయాన్ని వృథా చేయకుండా ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చదవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సొంతం చేసుకుని పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఫలితాల అనంతరం ఉన్నత విద్యకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని సౌకర్యాలతో అందుబాటులో ఉన్న జడ్పీ ప్లస్ లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆవుల వెంకట్, సురేష్ రెడ్డి, పిడి జయప్రద, పద్మావతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు లారీ క్రింద పడి యువకుడు మృతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు లారీ క్రింద పడి యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం ప్రొద్దుటూరు లో చోటు చేసుకుంది. సంఘటన పై రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... స్థానిక మైదుకూరు రోడ్డు లోని కృతింగా హోటల్ ఎదురుగా సినీ హబ్ కు వెళ్ళు దారిలో మలుపు వద్ద ఏపీ 39 డబ్ల్యు ఎన్ 1588 అనే నంబర్ గల లారీ మైదుకూరు వైపు నుండి వస్తూ సినీ హబ్ వైపుకు మలుపు తిప్పుతుండగా, అదే దారిలో వస్తున్న ఖాజీపేట మండలం, ఏటూరు గ్రామానికి చెందిన బంకి పునీత్ (17) తన ఏపీ 04 క్యూ 4801 నంబర్ గల బైక్ పై వస్తూ ఉండగా ప్రమాదవశాత్తు పై తెలిపిన లారీ కిందపడి అక్కడికక్కడే చనిపోయాడని వివరించారు. కాగా ఘటనలో లారీ డ్రైవర్ చింతల ఓబులేసును అదుపులోకి తీసుకుని, సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# గుండాల కోనలో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసా పత్రం

తిరుపతి జిల్లా ఎస్పిఆదేశాల ప్రశంసా పత్రం అందించినడిఎస్పి శ్రీనివాసరావు



**చిట్వేలి, మేజర్‌న్యూస్;** ఇటు మధ్యకాలంలో మహాశివరాత్రి ఉత్సవాలలో సందర్భంగా చిట్వేలి మండల పరిధిలోని గుండాల కోన కర్మాలేశ్వర స్వామి, ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చొరవతో అక్కడ గట్టి ఏర్పాటు నిర్వహించారు. కొండకోనలలో వెలసిన మహా దేవుని దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కడగకుండా అన్ని శాఖలు సమన్వయంతో అక్కడ విధులు నిర్వహించారు. ఆ శాఖలకు సంబంధించిన వారిని గుర్తించి తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, ఆదేశాల మేరకు శనివారం, రేణిగుంట డి.ఎస్.పి శ్రీనివాసరావు, రైల్వే కోడూరు రూరల్ సిఐ శ్రీనివాసులు, వారి చేతులు మీదుగా చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్, ఏ ఎస్ ఐ వెంగయ్య, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు,ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ రాధిక, పోలీస్ కానిస్టేబుల్ పురుషోత్తం, హోంగార్డ్ మోహన్ రాజు,నగిరిపాడు పంచాయతీ కార్యదర్శి ముత్యయ్య, సి క్రిందులు వారి పల్లె కార్యదర్శి హరికృష్ణ, వీఆర్ఏ లక్ష్మీనారాయణ, మహిళా సంరక్షణ కార్యదర్శులు అరుణ, లేహా యాదవ్, ఆర్టీసీ డ్రైవర్ ప్రభాకర్ రాజు, ఎఫ్ బి ఓ సుబ్బరాయుడు,వారికివారందించినసేవను గుర్తించి డిఎస్పి చేతులు మీదుగా రసంతా పత్రాలను అందించారు.ముందుగాశాలువాకప్పి సత్కరించారు. విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించిన ప్రతి ఒక్కరికి ఇలాంటి గౌరవం దక్కుతుందని ఈ సందర్భంగా డిఎస్పి వారిని అభినందించారు.

# సభ్యత్వాలతో నాయకుడి బలాన్ని మరింతగా పెంచుదాం

▪ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో తాతంశెట్టి నాగేంద్ర ▪ ఆశ్చర్యపోయే సంఖ్యతో సభ్యత్వ నమోదు సంఖ్యను చూపిస్తాం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ సభ్యత్వ నమోదు సంఖ్యతో నాయకుడి బలాన్ని మరింతగా పెంచుదామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ,అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రమైన చిట్వేలి లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన సభ్యత్వ సన్నాహక శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిట్వేలి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి జనసైనికులు పార్టీ అభిమానులు హాజరయ్యారు. ఈ శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగేంద్ర సభ్యత్వ నమోదు తీరును వివరించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ,గొప్పతనాన్ని చెప్పారు. ప్రారంభంలో 150 మందితో సభ్యత్వం నమోదు కాగా ఆ తరువాత అది 93 వేలకు చేరిందని, అనంతరం 3 లక్షలకు పెరిగిందని, దాని తర్వాత 6 లక్షలు, 2024 ఎన్నికల ముందు 12 లక్షల 13 వేల మంది జనసేన క్రియాశీలక సభ్యులు ఉండేలా పార్టీ బలపడిందని వివరించారు. ఇటీవల జనసేన సభ్యత్వ నమోదు సందర్భంగా జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో పవన్ కళ్యాణ్ ఇచ్చిన ప్రసంగానికి తన కళ్ళు చమ్మగిల్లాయన్నారు. పార్టీ మీద అభిమానంతో ఎంతోమంది కార్యకర్తలు తాను పర్యటనలకు వెళ్ళినప్పుడు రోడ్డు ప్రమాదాల్లోనూ, ఫ్లెక్సీలు కడుతూ కరెంటు తీగలకు బలైపోయి అసువులు బాసారన్నారు. అటువంటి మృతదేహాలు, బాధతో ఉన్న వారి తల్లిదండ్రుల కన్నీళ్ళ మీద తాను ఉపముఖ్యమంత్రి పదవిని అనుభవిస్తున్నానని, తాను బతికి ఉన్న చివరి క్షణం వరకు ప్రతి జన సైనికుడికి అండగా నిలబడతానని పవన్ కళ్యాణ్ చెప్పిన మాట తనను కదిలించిందని నాగేంద్ర వివరించారు. కూటమి ప్రభుత్వంలోభాగస్వామిగాఉన్నజనసేన ను ఎవరె-వరో ఎన్ని విధాలుగానో అప్రతిష్ట పాలు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రతి జన సైనికుడు తిప్పి కొట్టాలన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పెనగలూరు మండల నాయకులు ఎర్రంశెట్టి హరి రాయల్ ,మాట్లాడుతూ 2014లో జనసేన పార్టీఆవిర్భవించినప్పటినుంచి ఇప్పటిదాకా ఎత్తిన జెండా దించకుండా మోస్తున్నామన్నారు. రైల్వే కోడూరు జనసేన నాయకులు గంగన్న యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల క్షేమం కోసమే పవన్ చేసిన త్యాగ ఫలితంగా కూటమి ఏర్పడిందన్నారు. అందుకే ఆయన అంటే తనకు స్ఫూర్తి కలిగి జనసేనలో చేరినట్టు చెప్పారు. చిరంజీవి అంటే తనకు అభిమానం అన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో తమ పంచాయితీని కచ్చితంగా జనసేన నుంచి పోటీ చేసే అభ్యర్థిని గెలిపించి తీరుతానని వాగ్దానం చేశారు. చిట్వేలి మండల జనసేన నాయకులు మద్దూరి మన్మధ మాట్లాడుతూ ప్రతి జన సైనికుడు సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొని పవన్ కళ్యాణ్ పైన అభిమానం చాటుకోవాలన్నారు. చిట్వేలి మండల జనసేన నాయకులు కంచర్ల సుధీర్ రెడ్డి, మాట్లాడుతూ సభ్యత్వ నమోదు లోని మూడు విభాగాల గురించి వివరించారు. ఇదే సందర్భంగా తాను తన విధి నిర్వహణలో ఉండి నేరుగా సభ్యత్వ నమోదులో పాల్గొనలేనని, అందుకోసం 100 సభ్యత్వాల కయ్యే మొత్తాన్ని పార్టీ కోసం వితరణ చేస్తున్నట్టు చెప్పారు. ఇదే సందర్భంగా చిట్వేలి పట్టణంలోని సింగనమల వీధికి చెందిన పెద్దంగారి సాయి కూడా 100 సభ్యత్వాలకయ్యే మొత్తాన్ని తాను వితరణ చేస్తున్నట్టు ప్రకటించారు. చివర చిట్వేల్ మండలంజనసేననాయకులు మాదాసు నరసింహ ,మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం ఆశ్చర్యపోయేలా చిట్వేలు మండలం సభ్యత్వ నమోదు చేసి పవన్ కళ్యాణ్ ,కి గిఫ్టుగా ఇవ్వబోతున్నామని అన్నారుఈ కార్యక్రమంలో మాదాసు నరసింహ బత్తిన గంగయ్య ఎర్రం శెట్టి హరిబాబు, సూర్యల ధర్మయ్య తుపాకులు పెంచలయ్య మద్దూరి మన్మధ పెద్దం గారి సాయి కంచర్ల సుధీర్ రెడ్డి షేక్ రియాజ్ మాదాసు శివ ,దాది రామచంద్ర ఎర్రజన్న గారి చలపతి కొనిశెట్టి చక్రి గొబ్బూరు హరి బీద నవీన్ కొండయ్య గారి పల్లి మనీ సువారపు నాగేశ్వరరావు మోడం చిరంజీవి సుగవాసి శివ శంకర్ పగడాల శేషాద్రి ఎద్దుల జయచంద్ర సువ్వారపు హరిప్రసాద్ మహంకాళి నాగేంద్ర నాన బాల మోహన్ ,,పసుల సుబ్బు మాదినేని రాజా తాతం శెట్టి రెడ్డయ్య గంగయ్య సుంకర శీను ,కొత్తపల్లి ఈశ్వరయ్య పొన్నారెడ్డి తోట శివప్రసాద్, ఈడిగపల్లి నాగేంద్ర ,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు

జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో శనగ కంది ధాన్యాలను కొనుగోలు చేస్తామని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా తెలిపారు శుక్రవారం మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామ సచివాలయంలో రైతులతో మాట్లాడారు కంది శనగ పంటలు ఈ క్రాప్ నమోదయి ఉండి రైతుల నుండి మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు క్వింటా శనగలురూ5,875 కందులు క్వింటాల్ రూ8,000 కొనుగోలు చేస్తామన్నారు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో రైతుల పేర్లు రిజిస్టర్ చేయించుకుని ఆ తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించే తేదీ వివరాలను ఎస్ఎంఎస్ ద్వారా రైతులకు తెలియజేస్తామన్నారు ప్రొద్దుటూరు మార్కెట్ యార్డులో ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని మార్క్ ఫెడ్ డి ఎం పరిమళ జ్యోతి సంబంధిత అధికారులకు సూచించారు వాతావరణం అనుకూలించి శనగలోఎకరాకుపదిక్వింటాళ్లుదిగుబడులువచ్చాయని దిగుబడులు ఆధారంగా కొనుగోలు చేయాలని రైతులు జాయింట్ కలెక్టర్‌కువిన్నవించారు ఈ కార్యక్రమంలోఎంపీడీవోరామనాథరెడ్డి తహశీల్దార్ మనోహర్‌రెడ్డిమండల వ్యవసాయ అధికారిశివరామకృష్ణారెడ్డి ఆర్ఐ హుస్సేన్‌రెడ్డి గ్రామవ్యవసాయ సహాయకులు ఝాన్సీ వీఆర్వో కృష్ణమూర్తి పంచాయతి కార్యదర్శి రైతులు పాల్గొన్నారు

# మంత్రి లోకేష్ ఆదేశాలతో అనాధలకు ఆశ్రయం కల్పించిన రెవెన్యూ అధికారులు

5000 రూపాయలు బాధితులకు అందజేసిన ఆర్డీవో చంద్రమోహన్



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** గోపవరం మండలం పిపి కుంట సమీపంలో గత కొద్ది రోజుల క్రితం గోపవరం మండలం రేకలగుంట గ్రామానికి చెందినటువంటి "అన్నా-చెల్లెళ్ల బంధం" అనేటువంటి వృద్ధుల విషయం సోషల్ మీడియాలో వస్తున్నటువంటి కథనానికి స్పందించిన మంత్రి నారా లోకేష్ దృష్టికి చేరడంతో ట్విట్టర్ ద్వారా కడప జిల్లా కలెక్టర్ వెంటనే అనాధలను అన్ని విధాల ఆదుకునేలాచర్యలుచేపట్టాలని తెలపడం జరిగింది. కడప జిల్లా కలెక్టర్ ఐతీ.చెరుకూరి శ్రీధర్ బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ ఆదేశిస్తూ వారిని వివరాలు అడిగి తెలుసుకుని వారికి అవసరం అయినటువంటి సహాయాన్ని, ప్రాథమిక అవసరాలు సమకూర్చమని ఆదేశించడంతో బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారిఏ చంద్రమోహన్ గోపవరం మండల ఎమ్మార్వో జీవన్ చంద్రశేఖర్ వారి సిబ్బంది తోటి సదరు వృద్ధులను వారు నివాసం ఉంటున్నటువంటి పీపీ కుంటకు చేరుకొని వారి వద్ద నుంచి సమాచారం తీసుకొ న్న అనంతరం వారిలో అందుబాటులోనే ఉన్నటువంటి ఒకరైన పొంతగిరి లక్ష్మీనారాయణమ్మకి అవసరమైన ఆధార్ కార్డు సైతం లేకపోవడంతో ఆర్డీవో చర్వ తీసుకొని తక్షణమే స్థానిక సచివాలయానికి తీసుకువెళ్లి ఆధార్ ఎన్రోల్మెంట్ చేయించడం జరిగింది.అదేవిధంగా సదరు వృద్ధులను బద్వేల్ మున్సిపాలిటీ పరిధి గాంధీనగర్లో ఉన్నటువంటి ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలో చేర్పించి ఇక్కడ ఉన్నటువంటి నిర్వాహకులు పిడతల రవికుమార్, ఆశ్రమ నిర్వాహకులకు అప్పగించి వారికి అవసరమైనటువంటి సేవలను అందించాలని వారి బాగోగులు చూసుకోవాలని వివరిస్తూ వారికి మూడు జతలు బట్టలు మరియు 5000/- రూపాయల నగదు అందజేయడం జరిగింది. నైట్ షెల్టర్‌లో చేర్పించి స్థానికంగా ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కి ఆదేశిస్తూ ఆమెకు అవసరమైనటువంటి వైద్య పరీక్షలు చేయించి మందులను ఇప్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గోపవరం తహసిల్దార్ జీవన్ చంద్రశేఖర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ రెవెన్యూ సిబ్బంది అలాగే మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తదితరసిబ్బంది పాల్గొన్నారు.



# పునరుద్ధరణ చేసిన యూనియన్ బ్యాంక్‌ను ఘనంగా ప్రారంభించారు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల శాఖలో పునరుద్ధరించిన చేసిన ప్రాంగణాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జోనల్ మేనేజర్ పత్రి శ్రీనివాస్ కుమార్ , కడప రీజినల్ మేనేజర్ శ్రీమతి ఎ. లక్ష్మీ తులసి మరియు చీఫ్ మేనేజర్ & బ్రాంచ్ హెడ్ శ్రీ వెంకట్ కొమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ప్రారంభోత్సవం సందర్భంగా జోనల్ మేనేజర్ మాట్లాడుతూ, పులివెందుల ప్రాంత ప్రజలకు ఆధునిక సౌకర్యాలతో కూడిన బ్యాంకింగ్ సేవలను అందించడం మా ప్రధాన లక్ష్యమని తెలిపారు. వినియోగదారులకు సౌకర్యవంతమైన వాతావరణంలో వేగవంతమైన, పారదర్శకమైన మరియు నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ పునరుద్ధరణ చేయబడిందని పేర్కొన్నారు.రీజినల్ మేనేజర్ శ్ ఎ. లక్ష్మీ తులసి మాట్లాడుతూ, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను విస్తరించి, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య ఆర్థిక సేవలను మరింత బలోపేతం చేయడం కోసం బ్యాంక్ కృషి చేస్తోందని తెలిపారు.చీఫ్ మేనేజర్ బ్రాంచ్ హెడ్ వెంకట్ కొమ్మ మాట్లాడుతూ, ఖాతాదారుల నమ్మకమే మా బలం అని, కొత్త ప్రాంగణం ద్వారామరింతమెరుగైనసేవలు అందించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్‌సిబ్బంది, ఖాతాదారులు ప్రముఖులు పాల్గొన్నారు. కొత్త ప్రాంగణం ప్రారంభం కావడంతో ఖాతాదారులు హర్షం వ్యక్తం చేశారు.



# నేషనల్ సైన్స్ ఒలంపియాడ్‌లో సత్తాచాటిన రాజు హై స్కూల్ విద్యార్థులు



**రాజంపేట,మేజర్ న్యూస్;** ఒలంపియాడ్ ప్రతిభా పరీక్షల్లో రాజు హై స్కూల్ విద్యార్థుల విజయ పరంపర కొనసాగుతుంది. ఇటీవల మ్యాథ్స్ ఒలంపియాడ్ లో రాజు హై స్కూల్ కు చెందిన విద్యార్థి ప్రథమ ర్యాంక్ సాధించడంతో పాటు మరో ఐదు టాప్ ర్యాంకులు సాధించారు. అయితే ప్రస్తుతం సైన్స్ ఒలంపియాడ్ ప్రతిభ పరీక్షల్లో కూడా రాజు హై స్కూల్ కు చెందిన రెండు బ్రాంచ్ ల విద్యార్థులు సత్తా చాటి ఒలంపియాడ్ ప్రతిభ పరీక్షల్లో తమకు తామే సాటి అని నిరూపించారు. సైన్స్ ఒలంపియాడ్ లో గోల్డ్ మెడల్ ఆఫ్ డిస్టెన్స్ 26 మంది, గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్స లెన్స్ 66 మంది సాదించారు. సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థులను శుక్రవారం రాజు హై స్కూల్ లో సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, ఫస్ట్ బ్రాంచ్ హెచ్ఎం వి.మోహన్ రెడ్డి, సెకండ్ బ్రాంచ్ హెచ్ఎం గొల్ల బాలగంగాధర్, ఏఓ మల్లారెడ్డి, ఫస్ట్ బ్రాంచ్ లోయర్ సెక్షన్ ఇంచార్జ్ హబీబ్, సెకండ్ బ్రాంచ్ లోయర్ సెక్షన్ ఇంచార్జ్ గుర్రంకొండ కృష్ణవేణిలు అభినందించారు. ఈ సందర్భంగా సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, హెచ్ఎంలు వి.మోహన్ రెడ్డి , బాలగంగాధర్, ఏఓ మల్లారెడ్డి మాట్లాడుతూ ఇటు ప్రతిభా పరీక్షల్లోనూ, అటు పోటీ పరీక్షల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ర్యాంక్ లు, గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధిస్తుండటం ఎనలేని ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమపాఠశాలయాజమాన్యంపైపెట్టుకున్న నమ్మకానిఉపాధ్యాయులువమ్ముచేయకుండా విద్యార్థులు విద్యలో ప్రతిభ కనబరిచేలా బోధనలు చేస్తున్నందునే విద్యార్థులు ర్యాంకులను సాధిస్తు న్నారని తెలిపారు.ఒలంపియాడ్ ఫలితాల స్ఫూర్తితో మును ముందువిద్యార్థులతల్లిదండ్రుల ఆకాంక్ష మేరకు మంచి ఫలితాలు సాధిస్తామని వారు తెలిపారు.



# రిషిక ప్రియకు వెలుగు సంస్థలో కొవ్వొత్తులతో నివాళి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లెలో నివాసం ఉంటున్న చేనేత కార్మికుని కుమార్తె 7 సంవత్సరాలు వయస్సు గల బాలిక రిషిక ప్రియ దారుణ హత్య ఘటనపై వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి స్పందిస్తూ పిల్లలకు విలువలతో కూడిన విద్యతో,సంస్కారం నేర్పించాలనీ,శారీరకంగా,మానసికంగా, ఆధ్యాతి కంగా, బా వోద్వేగంగా మన భావాలని అదుపులో పెట్టుకోవాలని తెలియజేశారు. ఇటువంటి దారు ణాలు సమాజంలో ఎన్నో జరుగుతున్నాయనీ,వీటిని అరికట్టడం మనందరి బాధ్యత అని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి మాట్లాడుతూ క్రూరమృగాలు కూడా వాటికీ మనం హాని చేస్తేనే,మనకు అవి హాని తల పెడతా యని,కానీ నేడు సమాజంలో మన చుట్టూ ఉంటూ మంచితనం అనే ముసుగులో మానవ మృగాలుగా మారి ఎన్నో దారుణాలు చేస్తున్నారనీ,మన మదనపల్లిలో చిన్నారి రిషిక ప్రియ హత్యాచార ఘటనఎంతో బాధాకరమని,ఆడపిల్లలు ముఖ్యంగా గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ తెలుసుకోవాలని తెలిపారు.అనంతరం సోషల్ వర్కర్ యం.గీత మాట్లాడుతూ రిషిక ప్రియకు ఆత్మకు శాంతి, చిన్నారి తల్లిదండ్రులకు భగంవతుడు ధైర్యాన్ని అనుగ్రహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి, కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి,ఈసీ మెంబర్ యం. సుజాత,ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి సోషల్ వర్కర్ గీత వెలుగు సిబ్బంది,చిన్నారులు వృద్ధులు, రిషిక ప్రియ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.

# రేపు చెన్నై వైఎంసిఎలో ప్రపంచ శాంతి మహాసభ

### ఎరుకుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు పి.పుల్లయ్య



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** సామ్రాజ్యవాద ఆధిపత్య పోరులో యుద్ధ కాంక్ష వలన చిన్న దేశాలు నలిగిపోతూ ఆర్థికంగా చిన్నాభిన్నమవుతూ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పెనుగొండ పుల్లయ్య అన్నారు.శుక్రవారం నగరంలోని వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రస్తుత పరిస్థితులలోజీవ జాతి నాశనమే యుద్ధాలకు కారణమని స్పష్టంగా తెలుస్తోందని చెప్పారు.శాంతి దూత కె.ఏ.పాల్ ఇలాంటి యుద్ధాల నిలుపుదల చేయడమే లక్ష్యంగా ఈ నెల 22 వ తేదిన చెన్నైలోని యంగ్ మెన్స్ క్రిష్టియన్ అసోసియేషన్ నందు ప్రపంచ శాంతి మహా సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఈ సభలు విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఏఐవైహెచ్పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రెడ్డయ్య, వైస్ ప్రెసిడెంట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 164 పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రభుత్వం జీవో ప్రకటన జారీ చేసింది. ఏప్రిల్ 24వ తేదీ సంబేపల్లిలోనే మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వశీగుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓసి,బిసి విద్యార్థులు 1-9-2014 నుండి 31-8-2016 ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు1-9-2012 నుండి31-8 2016 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఫిబ్రవరి 23 తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఓసి బీసీ విద్యార్థులు 200 రూపాయలుఎస్సీఎస్టీవిద్యార్థులు 125 రూపాయలు పరీక్ష రుసుం చెల్లించాలన్నారు. ఓసిబిసి విద్యార్థులకు 35 మార్కులు ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 30 మార్కులుమినిమంరావాలన్నారు.విద్యార్థుల రిజర్వేషన్ల ఆధారంగానే సీట్లు కేటాయిస్తారని తెలిపారు. ఏదైనా సమాచారం కొరకు పాఠశాల ప్రిన్సిపాల్, మండల విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారిని సంప్రదించాలని సూచించారు.

# మహిళలు,బాలికలపై అత్యాచారాలు అరికట్టాలి

### – ఐద్వా నాయకురాలు డిమాండ్




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణంలో రుషికప్రియపై హత్యాచార దుర్ఘటన మరువక ముందే రాష్ట్రంలో పసిపిల్లలపై అటువంటి అత్యాచారాలు జరగడాన్ని ఐద్వా మదనపల్లె తీవ్రంగా ఖండించింది.శుక్రవారం మదనపల్లె విజయనగర్ కాలనీలో మహిళలు,బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ మహిళలు నిరసన ప్రదర్శన నిర్వహించి మహిళలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ మాట్లాడుతూ రిషికప్రియ హత్యాచారం సంఘటనపై సమగ్ర విచారణ జరిపి,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గంజాయి మత్తుపదార్థాలు వినియోగిస్తూ చిన్నపిల్లలపై హత్యాచారాలు చేస్తున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలన్నారు.ఈ దుర్ఘటన జరిగిన రెండు రోజులకే పీలేరులో చిన్నపిల్లపై అత్యాచారం చేసిన యువకుడిపైన కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇక్కడే కాకుండా గాజువాకలో కూడా ఇటువంటి దుర్ఘటన జరగడాన్ని తప్పుపట్టారు.కూటమి పాలనలో ఓ మహిళ హోమ్ మంత్రిగా ఉన్నా మహిళలు, బాలికలపై ఇలాంటి అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోవడం సిగ్గుచేటన్నారు.యువకులు పెడదారి పట్టేందుకు కారణ భూతమైన గంజాయి,డ్రగ్స్,మత్తు పదార్థాల అక్రమ రవణాను అరికట్టలేకపోవడం ప్రభుత్వ చేతకాని తనమని దుయ్యబట్టారు.ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు తగిన చర్యలు తీసుకొని మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నియంత్రించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మదనపల్లె పట్టణఅధ్యక్షకార్యదర్శులుషాహినా,రెడ్డి ప్రసన్న, నాయకురాళ్లుఅంజలి,లక్ష్మి,రమణమ్మ, కుమారి, సిఐటీయు జిల్లాకోశాధికారి హరిశర్మ పాల్గొన్నారు.

# విశ్వం కళాశాలలో స్టేట్ హ్యూమన్ రైట్స్ కాన్ఫరెన్స్

### – చైతన్య జనరల్ సెక్రటరీ కవితా రాణికి ఘనసన్మానం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసెంట్ స్టేట్ హ్యూమన్ రైట్స్ కాన్ఫరెన్స్ వారి ఆధ్వర్యంలో మానవ హక్కుల గురించి వాడు చట్టాల గురించి విశ్వం కాలేజ్ విద్యార్థులకు చక్కగా అవగాహన అయ్యేటట్లు చెప్పడమే కాకుండా మదనపల్లెలో విస్తృత సేవలు అందిస్తున్న వారికి హ్యూమన్ రైట్స్ నేషనల్ కమిషనర్ తాళ్లూరి ప్రసన్న కుమార్ మరియు నేషనల్ రీజినల్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ మరియు సౌత్ ఇండియా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ వివిధ రాష్ట్రాల హ్యూమన్ రైట్స్ కమిషన్ డైరెక్టర్స్ వారి ఆధ్వర్యంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలను కొనియాడి సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణిని హ్యూమన్ రైట్స్ కమిషన్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ సంస్థ నందు నిరాధారణకు గురైన 90 మంది చిన్నారులు పది మంది వృద్ధులతో కేవలం విధాత లాంటి దాతల సహకారంతో మాత్రమే సంస్థ నడుపుతుందని, పిల్లల హక్కుల కోసం ప్రతిక్షణం పనిచేసే చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకి ఈ సత్కారం లభించడం మరింత బాధ్యత కలిగిస్తుంది మరింత ముందుకు వెళ్లడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. మదనపల్లెలోని చైతన్య స్వచ్ఛందసేవా సంస్థను వారి సేవా కార్యక్రమాలను గుర్తించివారికిసత్కారం అందించిన నేషనల్ చైర్మన్ థాల్లూరి ప్రసన్న కుమార్ బృందానికి మరియు రీజినల్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తుందన్నారు.

# ఈనెల 24 నారాయణ పాఠశాల ఎస్.ఎల్.సి -2.0 ప్రోగ్రాం

### – జయప్రదం చేయాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్ పిలుపు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ఈనెల 24వ తేదీ అనగా (మంగళవారం) తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట పట్టణంలోని నారాయణ పాఠశాల ఎస్.ఎల్.సి-2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డీజీఎం కొండల రావు నారాయణ గ్రూప్,ఈ ఛాంప్స్ అతిథి ఏఆర్ ఫణి కుమార్, ఏజీఎం నారాయణ గ్రూప్,గౌరవ అతిథి నీలిమ, ఆర్ అండ్ ఏఎంపి ;డి హెడ్,ఈ – ఛాంప్స్ ప్రత్యేక ఆహ్వానితులుగా బి.ఆంజ నేయులు ఆర్ఐ ,పి.రెడ్డి శేఖర్ హెచ్.ఎస్. సి,కె.జ్యోతి ఈసీసీ,తహసీన్ ఈకేసి హాజరవుతు న్నట్లు ఆయనతెలిపారు. ప్రిన్సిపాల్,సిబ్బందివిద్యార్థినులచే ఆహ్వానిం చడం జరిగిందన్నారు.ఉదయం 9 గంటలకు ప్రారంభమై ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు హాజరైజయప్రదంచేయాలనిఆయన పిలుపునిచ్చారు.

# ఆర్‌యుబిలో ప్రయాణం ప్రజలకు అసౌకర్యం లేకుండా చొరవ చూపండి



**నందలూరు మేజర్‌న్యూస్:** ఆర్ యు బి (రైల్వే అండర్ బ్రిడ్జి) లో ప్రయాణం ప్రజలకు అసౌకర్యం లేకుండా చొరవ చూడాలని స్వర్ణాంధ్ర మదర్ లాండ్ స్కౌట్ మాస్టర్ వేపగుంట సాంరాజ్ నందలూరు స్టేషన్ మాస్టర్ కమలాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన రైల్వే అండర్ బ్రిడ్జి ట్రయల్ రన్ కోసం ప్రారంభించడం జరిగింది అయితే ఇందులో అరవపల్లి , నాగిరెడ్డి పల్లి మధ్య ప్రయాణించా లంటే ద్విచక్ర వాహనదారులకు చాలా ఇబ్బంది గా ఉందని, చాలా చోట్ల నీరు లీకేజీ అవుతుందని దాని వల్ల వాహనాలు జారీ పడే అవకాశం ఉందని అన్నారు, అలాగే పాదాచారులకు నడక దారి(ఫుట్ పాత్) కల్పించాలని, వాహనాలు వెళ్లేందుకు రోడ్డు మార్గం కూడా గుంతలు ఉన్నాయని వాటిని కూడా పుడ్చాలని కోరామన్నారు. అలాగే రైల్వే అండర్ బ్రిడ్జి లోపల లైటింగ్ ఏర్పాటు చేయాలి తెలిపాను అన్నారు. అందుకు స్పందించిన స్టేషన్ మాస్టర్ కమలాకర్ దీనిని మా పై స్థాయి అధికారులకు తెలిపి పరిష్కార దిశలోని తీసుకోస్తా అని తెలిపారు.

# మద్యం తాగి వాహనము నడిపిన ఇద్దరు వ్యక్తులకు రూ. 10 వేలు జరిమానా



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** మద్యం తాగి వాహనము నడిపిన ఇద్దరు వ్యక్తులకు కడప రెండవ స్పెషల్ జుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఒక్కొక్కరికి 10 వేలు రూపాయల చొప్పున జరిమానా విధించారని శుక్రవారం చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ ఎస్సై రాజరాజేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి మద్యం తాగి వాహనం నడుపుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపు లోకి తీసుకుని కేసు నమోదు చేసి వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచామని ఆయన తెలిపారు. న్యాయాధికారి ధనాసి సురేష్ బాబు వారిని మందలించి ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు చొప్పున జరిమానా విధించారని పేర్కొన్నారు. చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# నేటి నుండి మండలంలో స్వచ్ఛరథం కార్యక్రమం

### – ఎంపిడీఓ అబ్దుల్ షుకూర్ వెల్లడి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రభుత్వ కార్యదర్శి విజయవాడ వారి ఆదేశాల మేరకు నేటి నుండి బి.కొత్తకోట మండలం నందు స్వచ్ఛరథం గ్రామాల్లో పర్యటించనున్నట్లు ఎంపిడీఓ అబ్దుల్ షుకూర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇంటి నుండి వారు సేకరించిన పొడిచెత్త అనగా ప్లాస్టిక్,పేపరు,మెటల్,గ్లాస్,క్లాత్ బ్యాగులు ఇ – వేస్ట్ మొదలగునవి పాత సామాన్లు తీసుకుని వాటి విలువకు కుటుంబాలకు అవసరమైనటు వంటి నిత్యవసర వస్తువులు బదులుగా ఇవ్వబడునన్నారు.ఈ కార్యక్రమం స్వచ్ఛరథం ద్వారా జరుపబడునన్నారు.ఈనెల 21 నుండి మార్చి 30 వరకు మండలంలోని 15 గ్రామపంచాయతీలలో పర్యటించనుంది.కావున పంచాయతీ అభివృద్ధి అధికారులు మరియు సచివాలయ ఫంక్షనరీసు అందరూ గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛరథం పర్యటన వివరములు దండోరో ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామని ఆయన వెల్లడించారు.

# బద్వేల్ మునిసిపాలిటీ అభివృద్ధి సుందరీకరణపై మాస్టర్ ప్లాన్ తయారీపై సమావేశం



**మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..**

**బద్వేల్ మేజర్‌న్యూస్** : బద్వేల్ మున్సిపాలిటీని అభివృద్ధి పదంలో అదేవిధంగా సుందరీకరణలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచేందుకు మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేసాని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డినిర్వహించారు. బద్వేల్ మునిసిపాలిటీ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో పట్టణ మాస్టర్ ప్లాన్ తయారీకి సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో డబ్ల్యూ పి ఆర్ ఎస్, డబ్ల్యూ ఆర్ ఎస్ మరియు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించడం అత్యంత ముఖ్యమని కమిషనర్ తెలిపారు. పట్టణంలో ప్రస్తుత భూవిని యోగం, నివాస మరియు వాణిజ్య ప్రాంతాలు, రహదారుల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి, పార్కులు, ప్రజా సౌకర్యాలు, నీటి సరఫరా, కాలువలు, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలను సమగ్రంగాఅధ్యయనం చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి వార్డు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలు, రోడ్లు, డ్రైనేజీలు, ప్రజా అవసరాలకు ఉపయోగపడే ప్రదేశాలు మొదలైన వివరాలను సేకరించి నివేదిక రూపంలో సమర్పించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. అలాగే అనధికార నిర్మాణాలు, ట్రాఫిక్ సమస్యలు మరియు ఇతర మౌలిక వసతుల సమస్యలను కూడా గుర్తించి వివరాలు ఇవ్వాలని తెలిపారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో ప్రజల అభిప్రాయాలు మరియు సూచనలు కూడా ముఖ్యమని పేర్కొంటూ ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు. పట్టణ అభివృద్ధి సక్రమంగా సుస్థిరంగా జరగడానికి మాస్టర్ ప్లాన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో టౌన్ ప్లానింగ్ అధికారి చంద్ర మోహన్ గారు, టిపిబిఓలు నరసయ్య మొదలగు వారు , వార్డ్ అడ్మిన్ సెక్రెటరీలు, వార్డ్ ప్లానింగ్ సెక్రెటరీలు, వార్డ్ రెవిన్యూ సెక్రెటరీలు పాల్గొన్నారు.



# 16వ డివిజన్‌లో పర్యటించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏటూరు రామచంద్రారెడ్డి



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం పరిధిలోని కడప కార్పొరేషన్ 16వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ ఇంచార్జ్ ఏటూరు రామచంద్రారెడ్డి పర్యటించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మరియు శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గడపకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచనలతో ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా 16వ డివిజన్ పరిధిలోని నయనవారిపల్లె, పెద్ద ముసలిరెడ్డి పల్లె, కొన్నేపల్లి గ్రామాలను సందర్శించిన ఆయన, మున్సిపల్ కార్పొరేషన్ అధికారి శ్రీనివాసులు రెడ్డితో కలిసి గ్రామాల్లో డ్రైనేజీ, రోడ్లు, త్రాగునీటి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామాల్లో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు గుర్తించిన ఏటూరురామచంద్రారెడ్డిఅసహనం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ అధికారులు, పారిశుద్ధ్య కార్మి కులు సక్రమంగా విధులు నిర్వర్తించకపోవడం వల్లే పరిశుభ్రత లోపించిందని ఆయన వ్యాఖ్యానిం చారు. అపరిశుభ్ర వాతావరణం కొనసాగితే ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వెంటనే తగిన చర్యలు తీసుకుని గ్రామాల్లో శుభ్రతనుమెరుగుపరచాలనిఅధికారు లకు ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీకార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్**

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని బద్వేలు రోడ్ లో నివాసం ఉంటున్న నాగలూరు వెంకటేశ్ కు చెందిన గుడిసె ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతై నిరాశ్రయులుగా ఉన్న వారిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అగ్నికి ఆహుతి అయిన ఇంటిని సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని బద్వేలు రోడ్‌లో బతుకుదెరువు కోసం పొట్ట చేతపట్టుకొని వచ్చి పాములు పట్టుకుంటూ, పాత సామానులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న నాగలూరు వెంకటేశ్ నివాసం ఉంటున్న గుడిసె గురువారం రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై ఇంట్లోని విలువైన సామాను, డబ్బులు, సెల్ ఫోన్ వంటి సామాగ్రి మొత్తం కాలిపోయిందని వారు తెలిపారు. వెంకటేష్ కు భార్యతో పాటు 5గురు పిల్లలు ఉన్నారని వారు తెలిపారు. అగ్నిప్రమాద సమయంలో ఇంట్లో బీరువాలో ఉన్న విలువైన వస్తువులు మరియు ఆటో కంతు కోసం దాచుకున్న 20వేల రూపాయలు మరియు ఫ్రిడ్జ్, కూలర్, వంట సామాగ్రి మొత్తం కూడా అగ్నికి ఆహుతి అయి వెంకటేష్ కుటుంబం నిరాశ్రయులుగా మిగిలారని వారు అన్నారు. జీవనాధారం లేక బతుకుదెరువు కోసం గుడిసెలో నివాసం



ఉంటూపాములుపట్టుకుంటూ, ప్లాస్టిక్ వస్తువులను పాత సామానులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వెంకటేష్ కు చెందిన గుడిసె పూర్తిగా కాలిపోవడంతో కుటుంబం మొత్తం దిక్కు తోచని స్థితిలోఅయోమయంలో ఉన్నారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంవెంటనేస్పందించి వెంకటేష్ కుటుంబాన్నిఆదుకోవాలనివారుడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంమండలకమిటీ సభ్యులు గండిగురయ్య, సాన గోవిందు, ఎర్రంపల్లి అజయ్, కార్యకర్తలు అరవింద్, గురయ్య లు పాల్గొన్నారు.

# కడప నగరంలో అసాంఘిక కార్యకలాపాలపై స్పెషల్ డ్రైవ్

**అనుమానిత ప్రాంతాల్లో విస్తృత దాడులు**

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్** : కడప నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాల సేవనం, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. స్పెషల్ పార్టీ సిబ్బందితో పాటు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, కడప వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. డ్రోన్ కెమెరాల ద్వారా నింగి నుంచి నిఘా ఉంచుతూ, నేలపై పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి అనుమానితులను జల్లెడ పడుతూ గుర్తించే చర్యలు తీసుకుంటున్నారు. అనుమానిత ప్రాంతాల నుంచి పారిపోతున్న వ్యక్తులను డ్రోన్ కెమెరాల సహాయంతో గుర్తించి పట్టుకుని, వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం రైల్వే స్టేషన్, ఎర్ర.ముక్క పల్లి,



విశ్వం థియేటర్ వెనుక ప్రాంతం, పాత మునిసిపల్ ఆఫీస్, బుగ్గవంక పరీవాహక ప్రాంతం, తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు చేశారు.

# ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం

**– మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వై.వనజ**



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా సమితి (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విద్యార్థినులకు ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించబడిందని కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వై.వనజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినుల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే కాకుండా వారికికంటిపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోడులను కూడాఅందజేసినట్లుఎన్‌ఎస్‌ఎస్‌కో–ఆర్డినేటర్‌డాక్టర్‌బి.జ్యోతి వెల్లడించారు. ఈ కార్యక్రమం మదనపల్లెలోని వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతోవిజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ శిబిరంద్వారా విద్యార్థినులుకంటి ఆరోగ్యంపై చైతన్యం పొందడమే కాకుండా, తమఆరోగ్యసంరక్షణపై మరింత శ్రద్ధ చూపాలని నిర్వాహకులు సూచించారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సాధారణ సమావేశ భవనంలో శనివారం ఉదయం 10:30 గంటలకు సాధారణ సమావేశము జరుగుతుందని మునిసిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అజెండా లో పేర్కొన్న 34 అంశాలపై ప్రధానంగా చర్చ సాగుతుందని వివరించారు. కావున కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది హాజరు కావాలని సూచించారు.

# సేవా గుణమే మానవత్వానికి ప్రతీక

**– మేఐహెల్ప్‌యు ఫౌండేషన్**

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తుతెలియని వ్యక్తి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్ర దించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరేలక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్,వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి,శ్రీనాథ్ పాల్గొని అంత్యక్రియలను పూర్తి చేశారు. చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ లేని వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరగాలని ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామనివారు తెలిపారు. మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోనివృద్ధులకుసహాయంచేయదలచినఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు. 82972 53484, 9182244150.



# అన్నమయ్య మదనపల్లె జిల్లాగా ముఖ్యమంత్రి ప్రకటన

- మారనున్న నూతన జిల్లా ముఖచిత్రం
- పరిపాలన సౌలభ్యంకై జిల్లా కలెక్టరేట్ మరింత విస్తరణ
- పూర్తిస్థాయిలో ఒకే ప్రాంగణంలో ప్రభుత్వ జిల్లా కార్యాలయాలు
- మదనపల్లె మున్సిపాలిటీని కార్పోరేషనుగా మార్పు
- పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మాస్టర్ ప్లాన్
- సమావేశంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** త్వరలోనే మదనపల్లె అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెకు మహర్దశ పట్టనున్నదని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.శుక్రవారం స్థానిక బెంగళూరు బస్టాండు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు రోజుల క్రితం రాజంపేట పార్లమెంటు పరిధిలో అభివృద్ధిపైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డితో కలిసి అనేక అంశాలను తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వివరించారు.ఇందులో భాగంగానే అన్నమయ్య జిల్లా పేరును అన్నమయ్య మదనపల్లె జిల్లాగా ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందని తెలిపారు.పరిపాలన సౌలభ్యం కోసం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ప్రాంగణాన్ని అన్నివిధాలుగా అన్ని కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో చేర్చే విధంగా ముఖ్యమంత్రిని కోరడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా ప్రస్తుత కలెక్టరేట్ కార్యాలయానికి అనుబంధంగా ఉన్న బేబీ వెల్కం హోమ్,అటవీ శాఖ కార్యాలయం,రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం,ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అందులో జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు,కలెక్టర్ జాయింట్ కలెక్టర్ బంగ్లాలను,గెస్ట్ హౌస్‌లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని,దీనిపై సియం సానుకూలంగా స్పందించారని తెలిపారు.మదనపల్లె – రామ సముద్రం రోడ్డు అధ్వానంగా ఉండడంతో డబుల్ రోడ్డుగా మార్చే ప్రతిపాదనకు సీఎం సమ్మతించారని, అదేవిధంగా మదనపల్లె – నిమ్మనపల్లి రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చే అంశంపైన సానుకూలంగా స్పందించారన్నారు.మదనపల్లె పట్టణం శరవేగంగా విస్తరించడం, జనాభా రెండు లక్షలు దాటి పెరగడంతో మున్సిపాలిటీని కార్పొరేషనుగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారన్నారు.మదనపల్లె ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి సమ్మర్ స్టోరేజి ట్యాంకుల అసంపూర్తి నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు 20 నుంచి 25 కోట్లు నిధులు విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి సమ్మతించినట్లు ప్రకటించారు.మదనపల్లె పట్టణంలో రోజురోజుకి ట్రాఫిక్ సమస్య తీవ్ర తరమవుతున్న నేపథ్యంలో రోడ్లు విస్తరణ మరి అభివృద్ధి చేయటం బ్రిడ్జిలు,ఫ్లై ఓవర్ అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా ఏజెన్సీతో యాక్షన్ ప్లాన్ పూర్తిస్థాయిలో తయారు చేసే నివేదిక ప్రభుత్వానికి ఇవ్వనున్నారని తెలిపారు.రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మదనపల్లెలో గంజాయి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.గత ప్రభుత్వం పాపాలను ప్రస్తుతం తాము మోస్తున్నామని, 2019 కంటే ముందు రాష్ట్రంలో ఎక్కడైనా గంజాయి ,డ్రగ్స్‌ఉన్నాయా అని ప్రశ్నించారు.మూడు పర్యాయాలుగా ప్రజలు రాజంపేట పార్లమెంట్ సభ్యుడుగా మిథున్ రెడ్డిని గెలిపిస్తే మదనపల్లెకి ఏమి చేశారని నిలదీశారు. మదనపల్లి పట్టణం మరియు మండలంలో రోడ్లన్నీ గోతులు మయంగా మారాయని,తాము నిత్యం రోడ్లు భవనాలశాఖ ఈఈని సంప్రదిస్తూ సమస్యల పరిష్కారానికి స్పష్టతను ఇస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి మదనపల్లికి వచ్చి ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన,ఒక్కటైనా అమలు చేశారా అని ప్రశ్నించారు.మదనపల్లెలో రెండు పర్యాయాలు వైసిపి ఎమ్మెల్యేలు గెలిచిన అభివృద్ధి ఏమి చేయ లేదని,ఎంపీ మదనపల్లికి చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో గంజాయిపైన డ్రగ్స్ పైన ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని ప్రకటించారు.హెరిటేజ్ సంస్థకు ప్రభుత్వం సహకారం ఏమాత్రం అవసరం లేదని,ఇది పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిన కంపెనీ అని,వైసిపి ఉద్దేశపూర్వకంగా హెరిటేజీపై ఆరోపణలు చేయడం సమంజసం కాదని తిప్పి కొట్టారు. జిల్లా కేంద్రమైన మదనపల్లె అభివృద్ధిలో ప్రజాప్రతినిధులుగా ఎంపీ,ఎమ్మెల్యేలపై స్పష్టమైన బాధ్యత ఉందని, అందుకు అనుగుణంగా కృషి చేయాలని కోరారు. మదనపల్లె టమోటా మార్కెట్ యార్డును త్వరలోనే వేరే చోటికి మార్చడం జరుగుతుందని తెలిపారు.అభివృద్ధికి అన్ని విధాలా సానుకూలంగా జిల్లా కలెక్టర్ సహకరిస్తున్నారన్నారు.చిన్నారి రిషిక ప్రియ మరణం బాధాకరమని, దీనిపైన రాష్ట్ర హోం మంత్రి,జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు యువ మంత్రి నారా లోకేష్ ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రతి క్షణం వివరాలు తెలుసుకుంటూ సమీక్ష చేశారని గుర్తు చేశారు.డ్రగ్స్ కు అలవాటు పడ్డ నిందితుడు కులవర్ధన్ కు కర్మ వెంటపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదెండ్ల విద్యాసాగర్,నాదెండ్ల అరుణ్ తేజ, రామాంజులు,ఎస్.ఏ మస్తాన్,రాధమ్మ,సూదిల్లా సుధాకర్,దేవరింటిశ్రీనివాసులు,డాక్టర్‌గుత్తికొండ త్యాగరాజు, జంగాల వెంకటరమణ,రాగినేని రఘుపతి నాయుడు, మోడంసిద్ధప్ప, నీలకంఠ, ముసలికుంట నాగయ్య,నవీన్ చౌదరి, రామిశెట్టి కృష్ణ (కమలామద్రి), కె.వి.నాగరాజు, బాబునాయుడు,బిల్డర్‌రామకృష్ణ,శ్రీరామ సహదేవ నాయుడు, రైస్‌మిల్ శశికుమార్ బోనాసిజాన్ బాబు, బాలుస్వామి,అన్వర్‌బాషా,జి.వి.నాయుడు,కొత్తిండ్లు దొర స్వామి నాయుడు,బైగారి రాజానాయుడు,జాఫరన్నిషా, పులి మహాలక్ష్మీ,బైగారిభారతినాయుడు, దుబ్బిగాళ్లభాస్కర్, జెసీబి వేణు, మస్తాన్‌వలి,జయరాంయాదవ్,డి.రమేష్ రెడ్డి, మంజుతోపాటుపలువురునాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయలవారి జయంతి,వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

– శాసనసభలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పులివర్తి నాని – మదనపల్లె జెఏసి అధ్యక్షులు వై.ఎస్ మునిరత్నం హర్షం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** భారతదేశాన్ని పరిపాలించిన చరిత్ర ప్రసిద్ధిగాంచిన చక్రవర్తులలో ఒకానొకరు విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన శ్రీకృష్ణదేవరాయలు ప్రముఖులని జెఏసి అధ్యక్షులు డాక్టర్ వై.ఎస్ మునిరత్నం అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన జెఏసి సభ్యులు మహర్షి (భాస్కర్), ఆర్.ప్రసాద్ కుమార్, జి.రాము, బి.జయరామ్ ,కే.ఆంజనేయ కుమార్,కాలవ పల్లి కృష్ణమూర్తి, ఆకుల కృష్ణ మూర్తి,ఎం.ఆర్ సుదాకర్,హిందూ చైతన్య వేదిక బాలాజి,రెడ్డి శ్రీనివాస్,నరేంద్ర రాయల్ తదితరులతో కలసి మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయలు కేవలం ఒక గొప్ప పరిపాలనాదక్షుడు మాత్రమే కాదని,ఆయన సాహిత్య సాంస్కృతిక సమరాంగణ చక్రవర్తి అని గుర్తు చేశారు.సంస్కృత,తెలుగు,కన్నడ భాషలను ప్రేమించి పోషించిన కవిరాజు అన్నారు.వారి ఆస్థానంలో ఉద్ధండులైన అష్టదిగ్గజాలు (8 మంది కవులు) భువన విజయంలో అనునిత్యం నవరసోపేతమైన సాహిత్య, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించేవారన్నారు.



జనరంజక సుపరిపాలనతోపాటు వ్యవసాయం,వ్యాపార వాణిజ్యంతో పాటు సాగు ,త్రాగునీటి సౌకర్యాల కల్పన,ఆలయాల నిర్మాణం, నిర్వహణ ద్వారా దేశ ప్రజలలో స్వయం సమృద్ధి, దేశసమైఖ్యత సమగ్రతల పట్ల విశ్వాసాన్ని,సనాతన ధర్మ పరిరక్షణను పెంపొందించే అనేక శాసనాలను,పథకాలను స్వచ్ఛందంగా దేశ పౌరులు ఆచరించేటట్లు చేశారన్నారు.తన సామ్రాజ్య విస్తరణలో భాగంగా అనేక యుద్ధాలలో విజయం సాధించినందుకు అనేక పర్యాయాలు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి స్వర్ణ,రత్న, వజ్ర, వైడూర్యాలతో ఆభరణాలు సమర్పించుకున్నారని గుర్తు చేశారు.భారతదేశ గొప్ప చక్రవర్తిని సగర్వంగా స్మరించుకోవడం మనందరి కనీస బాధ్యత అన్నారు.ఆయన జయంతి,వర్ధంతిని ఎపి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.కాగా మదనపల్లెలో శ్రీ శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహాల స్థాపనకు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,అనువైన స్థలాన్ని కేటాయించి ఆనాటి రాయలవారి వలె, రాజకీయాలకు అతీతంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,టీటీడీ బోర్డు మెంబర్స్, నాయకులు, అన్నివర్గాల ప్రజలు,రాయలవారి విగ్రహం ఏర్పాటుకు అన్ని విధాలుగా సహకరించారని గుర్తు చేశారు. అయితే గురువారం శాసనసభలో ఈ అంశం మీద చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని మాట్లాడుతూరాయల వారి ఔన్నత్యాన్ని సభకు వివరి ంచి ఆయన జయంతి,వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వంఅధికారికంగానిర్వహించాలనికోరడం, సభాపతి, సానుకూలంగా స్పందిం చడంపైన సభకుకృతజ్ఞతాభివందనాలు తెలుపుతున్నామన్నారు.

## ప్రాథమిక పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించండి

ఎస్టియు మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య





**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు మడలం లోని చాలా ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు సరిగా లేవని ఎస్టియు మైదుకూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఈనెపాటి ఈశ్వరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూల్స్‌గా మార్చారని, కానీ వాటికి అవసరమైన సౌకర్యాలు కల్పించలేదని అన్నారు.ఓనిపెంట , శెట్టి వారిపల్లె మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో కిచెన్ షెడ్, బాలబాలికలకు విడిగా టాయిలెట్స్ లేవని అన్నారు. అదేవిధంగా తువ్వపల్లి క్రాస్ రోడ్ ప్రాథమిక పాఠశాల భవనం పూర్తి చేశారు. కానీ కిచెన్ షెడ్ బాలబాలికలకు టాయిలెట్స్ నిర్మాణం చేయలేదని అన్నారు. మండలంలోని చాలా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కావున జిల్లా మరియు మండల విద్యాశాఖాధికారులు వీటిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మనవి చేశారు. తద్వారా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు.

## ‘స్వచ్ఛ రథం’ సేవలు ప్రారంభం: ఎంపీడీవో జయశ్రీ

**పుల్లంపేట మేజర్‌న్యూస్:** పుల్లంపేట మండలంలోని అన్నీ గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చే దిశగా ప్రభుత్వం చేపట్టిన ‘స్వచ్ఛ రథం’ కార్యక్రమం 2026 ఫిబ్రవరి 21వ తేదీ నుంచి అన్ని గ్రామపంచాయతీలలో ప్రారంభమవుతుందని ఎంపీడీవో జయశ్రీ తెలిపారు. మొదటగా పుల్లంపేట గ్రామపంచాయతీ నుంచి ఈ సేవలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. పొడి చెత్తకు ప్రోత్సాహకాలు స్వచ్ఛ రథం ద్వారా గ్రామాల్లోని పొడి చెత్తను సేకరించనున్నారు. ప్లాస్టిక్ వస్తువులు, పేపర్లు, మెటల్, గ్లాస్ వస్తువులు, పాత బట్టలు, బ్యాగులు, పనికిరాని కంప్యూటర్ భాగాలు, టీవీలు, మొబైల్ చార్జర్లు, ఎలక్ట్రికల్ మరియు కేబుల్ వైర్లు వంటి ఈ–వేస్ట్‌ను స్వచ్ఛ రథానికి అందించవచ్చని అధికారులు తెలిపారు.సేకరించిన పొడి చెత్తకు బదులుగా కొబ్బరి నూనె, సర్ఫ్ ప్యాకెట్లు, గోధుమపిండి, మినపప్పు, కందిపప్పు, కంఫర్ట్ ప్యాకెట్లు, లేస్ ప్యాకెట్లు, టూత్‌పేస్టులు, షాంపూలు, టూత్ బ్రష్‌లు, పెన్సిల్లు, పెన్నులు వంటి నిత్యావసర వస్తువులు ఉచితంగా అందజేయనున్నట్లుపేర్కొన్నారు.‘మనగ్రామంమన బాధ్యత’గ్రామ ప్రజలు తడి చెత్తను పొడి చెత్త నుండి వేరు చేసి స్వచ్ఛ రథానికి అందించి గ్రామాల పరిశుభ్రతకు తోడ్పడాలని మండల పరిపాలన కార్యాలయం విజ్ఞప్తి చేసింది. స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవాలి

## నేడు అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని 1999 నవంబరు 17న యునెస్కో ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా పరిరక్షణ కార్యక్రమాన్ని యునెస్కో డైరెక్టర్ జనరల్ ప్రకటిస్తూ వస్తున్నారు. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో చెబుతోంది. యునెస్కో 1999 ఫిబ్రవరి 21 న అంతర్జాతీయ మాతృభాష దినంగా ప్రకటించింది. 2000 ఫిబ్రవరి 21 నుండి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. బంగ్లాదేశీయులు (అప్పటి తూర్పు పాకిస్తానీయులు) చేసిన భాషా ఉద్యమానికి నివాళిగా ప్రతి ఏట ఈ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. 1947 లో భారత దేశం, పాకిస్తాన్ విభజన జరిగినప్పుడు పాకిస్తాన్ రెండు భౌగోళికంగా వేర్వేరు భాగాలు ఏర్పడింది. ఒకటి తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుతం బంగ్లాదేశ్ అని పిలుస్తారు) రెండవది పశ్చిమ పాకిస్తాన్ (ప్రస్తుతం పాకిస్తాన్ అని పిలుస్తారు). సంస్కృతి, భాష మొదలైన వాటిలో రెండు ఒకదానికొకటి చాలా భిన్నంగా ఉండేవి. ఈ రెండు భాగాలను భారతదేశం వేరు చేసింది. తూర్పు పాకిస్తాన్ (ఇప్పుడు బంగ్లాదేశ్), పశ్చిమ పాకిస్తాన్ (ఇప్పుడు పాకిస్తాన్ ) కలిపి మెజారిటీ ప్రజలు బెంగాలీ లేదా బంగ్లా భాష ఎక్కువగా మాట్లాడే వారు. 1948 లో అప్పటి పాకిస్తాన్ ప్రభుత్వం ఉర్దూను పాకిస్తాన్ జాతీయ భాషగా ప్రకటించింది. దీనికి తూర్పు పాకిస్తాన్ ప్రజలు అభ్యంతరం తెలిపారు. తూర్పు పాకిస్తాన్ జనాభాలో ఎక్కువ భాగంబెంగాలీమాట్లాడతారు. ఉర్దూతో పాటు బెంగాలీ కూడా జాతీయ భాషలలో ఒకటిగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను తూర్పు పాకిస్థాన్‌కు చెందిన ధీరేంద్రనాథ్ దత్తా 1948 ఫిబ్రవరి 23 న పాకిస్తాన్ రాజ్యాంగ సభలో లేవనెత్తారు. తూర్పు పాకిస్తాన్ ప్రజలు (ప్రస్తుతం బంగ్లాదేశ్) నిరసనలు చేపట్టారు. భాష సమాన హోదా కోసం ఉద్యమం చేపట్టారు. ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం 144 సెక్షన్, ర్యాలీలు, మొదలైనవి ఢాకా నగరంలో నిషేధించింది. ఢాకా విశ్వవిద్యాలయం విద్యార్థులు, సాధారణ ప్రజల సహకారంతో భారీ ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేశారు. 1952 ఫిబ్రవరి 21 న ర్యాలీలో పాల్గొన్న వారిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సలాం, బర్కాట్, రఫీక్, జబ్బర్, షఫియూర్ మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. చరిత్రలో ఇది చాలా అరుదైన సంఘటన, ప్రజలు తమ మాతృభాష కోసం ప్రాణాలను అర్పించారు. పోలీసుల దాడికి నిరసనగా ముస్లిం లీగ్‌అదే రోజు పార్లమెంటరీ పార్టీకి రాజీనామా చేశారు. ఉద్యమం పెరుగుతున్న నేపథ్యంలో, పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం చివరకు దిగి వచ్చింది. 1954 మే 8 న పాకిస్తాన్ రాజ్యాంగ సభలో బెంగాలీని రాష్ట్ర భాషలలో ఒకటిగా స్వీకరించారు. 1956లో పాకిస్తాన్ మొదటి రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు, ఆర్టికల్ 214 లో బెంగాలీ ఉర్దూలను పాకిస్తాన్ రాష్ట్ర భాషలుగా పేర్కొంది. 1971లోబంగ్లాదేశ్ స్వతంత్రమైనప్పుడు, బెంగాలీ ఏకైక రాష్ట్ర భాషగా ప్రవేశపెట్టబడింది. యునెస్కో బంగ్లా భాషా ఉద్యమం, మానవ భాష సాంస్కృతిక హక్కులను పురస్కరించుకుని 1999 ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ప్రకటించింది.

చరిత్ర...పాకిస్థాన్ ఏర్పాటుకు ముందు పరిస్థితి 1947లో భారతదేశ విభజన తర్వాత పాకిస్థాన్ రెండు భౌగోళిక భాగాలుగా ఏర్పడింది: తూర్పు పాకిస్థాన్ (ప్రస్తుతం బంగ్లాదేశ్) పడమటి పాకిస్థాన్ (ప్రస్తుతం పాకిస్థాన్) ఈ రెండు ప్రాంతాలు భౌగోళికంగా వేరు కాగా, భాష, సంస్కృతి పరంగా కూడా ఎంతో భిన్నంగా ఉన్నాయి. తూర్పు పాకిస్థాన్ ప్రజలు బంగ్లాను ప్రధాన భాషగా ఉపయోగించగా, పడమటి పాకిస్థాన్ ప్రజలు ఉర్దూ, పంజాబీ భాషలను ఎక్కువగా ఉపయోగించేవారు. భాషా ఉద్యమం 1948 నుంచి 1952 వరకు 1948లో, పాకిస్థాన్ ప్రభుత్వం ఉర్దూనే దేశపు ఏకైక జాతీయ భాషగా ప్రకటించింది. అయితే, తూర్పు పాకిస్థాన్ జనాభాలో అధిక శాతం బంగ్లా మాట్లాడేవారే. దీంతో, తూర్పు పాకిస్థాన్ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. 1948 ఫిబ్రవరి 23న, తూర్పు పాకిస్థాన్‌కు చెందిన ధీరేంద్రనాథ్ దత్తా, పాకిస్థాన్ రాజ్యాంగ సభలో బంగ్లాను కూడా జాతీయ భాషగా గుర్తించాలని ప్రస్తావించారు. కానీ, ఈ ప్రతిపాదనను ప్రభుత్వం తిరస్కరించింది. 1952లో, భాషా ఉద్యమం ఉధృతమైంది. ఫిబ్రవరి 21న, ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ కాల్పుల వల్ల అయిదుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.




యునెస్కో గుర్తింపు...1998లో, కెనడాలో నివసిస్తున్న బంగ్లాదేశీ రఫీకుల్ ఇస్లాం, అబ్దుస్ సలాం అనే ఇద్దరు వ్యక్తులు "భాషల పరిరక్షణ కోసం ప్రత్యేకమైన రోజు ఉండాలనే" ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితికి పంపారు. 1952 ఫిబ్రవరి 21 జరిగిన భాషా ఉద్యమాన్ని గుర్తుచేసేం దుకు, ఈ తేదినే అంతర్జాతీయ మాతృభాషా దినో త్సవంగా ప్రకటించాలని సూచించారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం యునెస్కోలోఈ ప్రతిపాదనను ప్రవేశపెట్టగా, అప్పటి ప్రధాన మంత్రి శేఖ్ హసీనా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. 1999 నవంబరు 17న యునెస్కో 30వ జనరల్ అసెంబ్లీ లో ఫిబ్రవరి 21ను అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా గుర్తించాలని ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

ఆవశ్యకత...భాషలు, సంస్కృతిని, చరిత్రను పరిరక్షించే అత్యంత కీలకమైన సాధనాలు. మాతృభాషలను ప్రోత్సహించడం వల్ల 1. బాషా వైవిధ్యం అభివృద్ధి చెందుతుంది. 2. బహుభాషా విద్య ప్రోత్సాహించబడుతుంది. 3. ప్రపంచ వ్యాప్తంగా భిన్న సంస్కృతులపై అవగాహన పెరుగుతుంది. 4. భిన్నత్వంలో ఏకత్వం, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలు పెంపొందుతాయి.

# దువ్వూరులో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- మద్దతు ధర క్వింటాకు రూ. 5,875**

**- వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులో శనగ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. శనగ పండించిన రైతులు ప్రభుత్వం కల్పించిన ఈ కనీస మద్దతు ధర అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. మండలంలోని శనగ రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ లో తమ పంటను నమోదు చేసుకుని ఉండాలి. అర్హులైన రైతులు తమ గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల వద్ద ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకు లను కలిసి, కొనుగోలు కేంద్రం కొరకు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. క్వింటా శనగలకు రూ. 5,875గాప్రభుత్వంనిర్ణయించింది. నాణ్యత పరంగా శనగల్లో తేమ 14 శాతం లోపు ఉండాలి. రైతులు తాము పండించిన శనగలను తమ సొంత గోనె సంచులలో నింపుకుని, సొంత రవాణా ఖర్చులతో కొనుగోలు కేంద్రానికి తీసుకురావాల్సి ఉంటుంది. కేంద్రం వద్ద సరుకును జల్లెడ పట్టి, నాణ్యతను పరిశీలించిన అనంతరం మార్క్ ఫెడ్ వారి గోనె సంచులలోకి మారుస్తారు. కొనుగోలు కేంద్రంలో విక్రయించిన సరుకుకు సంబంధించిన నగదును 15 రోజుల వ్యవధిలోనే నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అమర్నాథ్ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని శనగ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానేతమపంటనుఅమ్ముకోవాలనిఆయన తెలిపారు.

# బికె పల్లి మస్జిద్-ఎ-హంజాలో రంజాన్ మాసపు ప్రత్యేక ప్రార్థనలు

**- హాజరైన వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రంజాన్ పవిత్ర మాసంలో వచ్చే మొదటి శుక్రవారం (జుమ్మా) ముస్లింలకు అత్యంత విశేషమైనదని వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్‌అహమ్మద్‌పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లె టౌన్, బికె పల్లి మస్జిద్ - ఎ - హంజాలో ప్రత్యేక ప్రార్థనలలో మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. స్థానిక ముస్లింల ఆహ్వానం మేరకు నిస్సార్ అహమ్మద్ బికె. పల్లి మస్జిద్ - ఎ - హంజాకు విచ్చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు, స్థానిక ముస్లింలతో కలిసి ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్), ఖురాన్ పఠనం, ఉపవాసం మరియు దాన ధర్మాలు చేయడం ద్వారా అల్లాహ్ అనుగ్రహం పొందుతారని వెల్లడించారు. ఆధ్యాత్మిక శుద్ధికి, ప్రార్థనలు అంగీకరించబడటానికి మరియు పుణ్యం పెంచుకోవడానికి సువర్ణావకాశంగా భావిస్తారని అన్నారు. రంజాన్ మాసం మొదటి రంజాన్ మాసంలో శుక్రవారం అత్యంత పవిత్రమైన రోజుగా పరిగణించబడుతుందని, మసీదులలో ప్రత్యేక జుమ్మా నమాజ్ (శుక్రవారం ప్రార్థన) ఖుత్బా (బోధన) వింటారు. ఉపవాస దీక్షల (రోజా) మధ్యలో ఆధ్యాత్మిక చింతనతోగడుపుతారు. ప్రవక్తపైఆశీర్వాదాలు(దురూద్) పఠించడం, ఖురాన్ పఠించడందానధర్మాలు చేయడం(సదకా)విశేష పుణ్యఫలాన్ని ఇస్తుం దని ప్రతిముస్లింనమ్మకమని వెల్లడించారు. నిస్సార్‌అహమ్మద్‌తోపాటు సులేమాన్ ,మగ్బుల్ అహమ్మద్, బషు, చంద్ బాషా, నూర్, ఖాదర్ బాషా, వల్లి, ముబారక్, హుస్సేన్, యూనస్, షానవాజ్, ఖాదర్‌బాషా, ఫయాజ్, ఫక్రుద్దీన్, సత్తార్, జబియుల్లా, యాసీన్, ఖిజార్ ఖాన్, నాసిర్, సాదిక్, సోహైల్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.



# మామూళ్ల మత్తులో రెవెన్యూ అధికారులు.. యదేచ్ఛగా భూకబ్జాలు

**- రెవిన్యూ సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలో రోజురోజుకు భూ కబ్జాలు పెరుగుతున్నాయని, అరికట్టాల్సిన రెవిన్యూ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ కబ్జాదారులకు సహకరిసున్నారని ఇదేనా కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పు అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ ఘాటుగా విమర్శించారు. శుక్రవారం స్థానిక బద్వేల్ భగత్ సింగ్ నగర్ లోని పార్టీ కార్యాలయం నందు జరిగిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మరియు అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తామని గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసి కబ్జాకు గురైన సుమారు 30 వేల ఎకరాల భూములను స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు పంచుతామని మాట ఇచ్చి మోసం చేసిందని వారు విమర్శించారు. నియోజకవర్గంలో జరిగిన భూకబ్జాలపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ నేటికీ పై స్థాయి నుంచి కిందిస్థాయి వరకు ఉన్న రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకున్నట్లు




నటిస్తూ కబ్జాదా రులకు సహకరిస్తున్నారని, అలాగే ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను సైతం తుంగలో తొక్కి కబ్జాదారులు ఇస్తున్న మామూళ్ల మత్తులో జోగుతూ తెర వెనుక ఎలా తప్పిం చుకోవాలో ఏ విధంగా కోర్టుకు పోవాలో మొత్తం కథ నడిపిస్తూ అర్హులైన పేదలకు న్యాయం జరగకుండా పాత్ర పోషిస్తున్నారని వారు ఆరోపించారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ప్రతి సోమ వారం గ్రీవెన్స్ సెల్ పేరుతో అర్జీలు స్వీకరిస్తున్న కనీసం ఇంతవరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలే దంటే రెవెన్యూ అధికారులు ఎవరి వైపు పనిచేస్తున్నారో ప్రజలు గమ నిస్తున్నారని గ్రీవెన్స్ పైన కూడా ప్రజలకు నమ్మకం పోతుందని దీన్నిబట్టి మీ వృత్తి పట్ల ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉందో ఆత్మ విమర్శ చేసు కోవాలని రెవెన్యూ అధికారులకు ఆయన హితవు పలికారు. భూ కబ్జాలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టిన అధికారులకు నేడు పరస్పరం ఆరోపణలు చేసుకుం టున్న కబ్జా రాయుళ్ల పైన ఎందుకు కేసులు పెట్టడం లేదు ఎందుకు జంకుతున్నారు ప్రజలకు సమాధా నం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ పెద్దలు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రచార ఆర్భాటాలు మానుకొని ప్రజల కోసం పనిచేస్తే ప్రజల ఆశీర్వదిస్తారని వారు హితువు పలుకుతూ ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తు పోరాటా లకు సిద్ధమవుతామని హెచ్చరించారు .మండల రెవిన్యూ అధికారులు కబ్జాలను అడ్డుకోవాల్సింది పొయ్యి స్వయంగా రెవిన్యూ డివిజినల్ . అధికారే కాసినాయన మండలం లో టిప్పర్ లను జేసిబిలను సీజ్ చెయ్యడం అభినందనీయం అని నియోజకవర్గంలోని తహసీల్దార్ లు ఆర్డీవోలాగనిబద్ధతతోవిధులునిర్వహిస్తే నియోజక వర్గలో కబ్జాలకు అరికట్ట వచ్చునిహి తువు పలికారు త్వరలోనే నియోజక వర్గ కబ్జాలపై జిల్లా కలెక్టర్ కి రెవెన్యూడివిజనల్‌అధికారికి నివేదిక సమర్పిస్తామని వారు హెచ్చరిక చేసారు. ఈ కార్యక్రమంలో రావణరాజు, విజయరావు, జయరామరాజు, కె, బాబు, నారాయణ, మహబూబ్ బాషా, చిట్టిబాబు, గుర్రప్ప, సంసన్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అందరు భాద్యతగా వ్యవహరిస్తే దోమల నియంత్రణ సాధ్యం

**సబ్ - యూనిట్ ఆఫీసర్ టి. నరసింహా రెడ్డి ..**



**బద్వేల్ మేజర్ న్యూస్:** దోమల నియంత్రణ జరగాలంటే ప్రజల అందరి భాద్యతగా వ్యవహరించడం తో పాటు ప్రతి ఒక్కరు దోమతెరలు వాడటం శ్రేయస్కరమని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహ రెడ్డి అన్నారు. బద్వేల్ మండలంలో తిరువెంగలపురం గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ఇల్లులు తిరిగి బానలు, ఫ్రిజ్జులు, డ్రమ్ములు, టైర్లను పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. కాచి వడగట్టిన నీటిని త్రాగాలని సూచించారు. వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి, వేల రూపాయలు పోగొట్టుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ, దోమల వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధులు వస్తాయన్నారు. ఏ జబ్బులు వచ్చిన భయపడవలసిన



అవసరం లేదన్నారు. నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నా రన్నారు. 104, విలేజ్ హెల్త్ క్లినిక్ లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయ న్నారు. వీటిలో ప్రతి ఒక్కరూ వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ధోమ ఎంత కంత్రీ ధానివే అటు పక్కా ఉంటావు ఇటు పక్కా ఉంటావు చటుక్కున కాటేసిపోతావు అనే పాటను పాడి నరసింహ రెడ్డి పలువురిని అలరింపజేసారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ హర్షిత, ఏఎన్ఎం వాణి, హెడ్మాస్టర్ వి. రామ్ మోహన్ కె.గురువి రెడ్డి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించండి

**-ఎస్టియు మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య**





**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు మడలం లోని చాలా ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు సరిగా లేవని ఎస్టియు మైదుకూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఈనెపాటి ఈశ్వరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూల్స్ గా మార్చారని, కానీ వాటికి అవసరమైన సౌకర్యాలు కల్పించలేదని అన్నారు.ఓనిపెంట , శెట్టివారిపల్లె మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో కిచెన్ షెడ్, బాలబాలికలకు విడిగా టాయిలెట్స్ లేవని అన్నారు.అదేవిధంగా తువ్వపల్లి క్రాస్ రోడ్ ప్రాథమిక పాఠశాల భవనం పూర్తి చేశారు. కానీ కిచెన్ షెడ్ బాలబాలికలకు టాయిలెట్స్ నిర్మాణం చేయలేదని అన్నారు. మండలంలోని చాలా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కావున జిల్లా మరియు మండల విద్యాశాఖాధికారులు వీటిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మనవి చేశారు. తద్వారా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన పుత్తా నరసింహారెడ్డి

**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం బాలుపల్లి గ్రామానికి చెందిన గోపాల్ యాదవ్ కుమారుడి వివాహ వేడుకకు శుక్రవారం పుత్తా నరసింహారెడ్డి హాజరయ్యారు.వివాహ వేడుకలో పాల్గొన్న ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి,



వారి దాంపత్య జీవితం ఆనందమయం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొని వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

# కలెక్టర్ సారు రెవెన్యూ అధికారుల విన్నపాలు వినండి సారు

**-ఒంటిమిట్ట గ్రామ రెవెన్యూ అధికారులు**




**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఒంటిమిట్ట మండలంలోని రెవెన్యూ అధికారుల బాధలు విన్నవించుకుంటూ కలెక్టర్ సార్ కు అర్జీ ద్వారా మొర పెట్టుకున్నారు. సర్వేలో పాల్గొంటున్న గ్రామ రెవెన్యూ అధికారులకు మరియు గ్రామ సర్వేలకు స్వర్ణ గ్రామం నందిని జరుగుతున్న సర్వేల నుండి మినహాయింపు ఇవ్వాలని జిల్లా. జిల్లా డబ్ల్యూ ఎస్ అధికారికి మండల ఎంపీడీవోలకు ఇచ్చినప్పటికీ సువర్ణ గ్రామస్థాయిలో ఉత్తర్వులు అమలు కావడం లేదని మరియు పంచాయతీ సెక్రటరీలు గ్రామ రెవెన్యూ అధికారులకు గ్రామ సర్వేలకు రీ సర్వే భారం పట్టాదారు పాలు పుస్తకాల తయారీ పట్టాదారులకు. ఈ కేవైసీ ద్వారా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ఉన్నప్పటికీ అధిక క్లస్టర్లను.ఖఖీూ సర్వేలో పెన్షన్ పంపిణీలో జరుగుతుందని అలాగే గ్రామపంచాయతీ సెక్రటరీలు. 1234 గ్రేడ్ వారు మేము ఱఱూ లు గా చెప్పుకుంటూ డిజిటల్ లాగిన్ నందు ఖఖీూ సర్వే నిమిత్తము కేటాయించవలసిన క్లస్టర్ల సంఖ్య వారు కొంతమంది వారికి కేటాయించుకోకుండా కొంతమంది కేవలం ఒక క్లస్టర్ మాత్రమే కేటాయించుకుని గ్రామ రెవెన్యూ అధికారులను సర్వేయర్లను వేధించడం సరికాదన్నారు. స్వర్ణ గ్రామం అందలి ప్రతి ఒక్క ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను తప్పనిసరిగా పంచాలని ఉన్నప్పటికీ వెల్ఫేర్ అసిస్టెంట్ లాగిన్ నందు పంచాయతీ సెక్రటరీలు వారికి క్లస్టర్లను కేటాయించుకోకుండా కేవలం అజమా ఇసికి మాత్రమే మేమున్నామని తెలియజేస్తూ ఎంపీడీవో కు. ఎంజీఎస్ఓ కు తప్పుడు సమాచారం ఇస్తున్నారు అన్నారు సర్వేనందు ప్రోగ్రెస్ లేనప్పటికీ కేవలం గ్రామ రెవెన్యూ అధికారులకు గ్రామ సర్వేలకు మెమోలు మండల స్థాయి అధికారులు ఇవ్వడం జరుగుతుంది అందువలన పంచాయతీ సెక్రెటరీలు రీ సర్వే లో పాల్గొంటున్నందున వారికి తప్పకుండా మినహాయింపు ఇవ్వాలని. జ్రూూ మేము ఇచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ. ఱఱూ లు పంచాయతీ సెక్రటరీలు స్వర్ణ గ్రామంలో మీరు తప్పకుండా పూర్తిచేయాలని హుకుం జారీ చేయడం సరికాదు అన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులకు.జాబ్ డాట్. నందుమొదటి ప్రాధాన్యత రెవెన్యూ పనులు కేటాయించాలని1. రీ సర్వే 2 గ్రామ రెవెన్యూ అధికారులకు లైన్ డిపార్ట్మెంట్ అయినా రెవెన్యూ డిపార్ట్మెంట్ ద్వారా శాలరీ ఇచ్చే లాగున గౌరవ తాసిల్దార్ వారిని డి డి ఓ గా వలసిందిగా స్వర్ణ గ్రామ క్లస్టర్ల కేటాయింపులో వీఆర్వోలుకు సర్వేర్ లకు మినహాయింపు ఇవ్వాలని కోరుచున్నాము అలాగే లైన్ డిపార్ట్మెంట్ వారిని సంప్రదించకుండా మండల స్థాయి స్వర్ణ గ్రామ అధికారులుమెమోల ద్వారా తప్పు లేనప్పటికీ వేధించకుండా చూడాలని కోరడమైనది.

# అక్రమాలకు పాల్పడిన జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి: ఏబీవీపీ






**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారి గా బాధ్యతలు చేపట్టినప్పుడు నుంచి అవినీతి, అక్రమాల ఆరోపణలు ఎదుర్కొటున్న కడప జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలని కడప నగరంలోని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వారి కార్యాలయం నందు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) మరియు ప్రగతిశీల రేవాల్యూషనరి విద్యార్థి యువజన సంఘం(పి ఆర్ యస్ వై ఫ్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కార్యాలయంలో ఏవో విజయకుమార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర మీడియా కన్వీనర్ కోడూరు మల్లికార్జున, పి ఆర్ యస్ వై ఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్ర బాబు మాట్లాడుతూ కడప నగరంలోని ఎర్రముక్క పల్లెలో ఉన్న శ్రీ చౌడేశ్వరి ఒరియంటల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పని పని చేస్తున్న గుత్తి రెడ్డి జయలక్ష్మి గారు గత ఆరు నెలల క్రితం పదవీ విరమణ చేసినారు కానీ తన సర్వీస్ రిజిస్టర్ ఎస్ ఆర్ నందు తన పుట్టిన తేదీని మార్చుకొని ఆమె పదవిని 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు పెంచుకోవడం జరిగిందన్నారు. యస్ ఆర్ రిజిస్టర్స్ లో పుట్టిన తేదీని మార్చిన విషయం తెలుసుకున్న డి ఈ ఓ గారు కొన్ని రోజులు హామీ పెన్షన్ ప్రపోజల్ పెండింగ్ లో పెట్టి తను చదివిన పదవ తరగతి సర్టిఫికెట్ను తీసుకురావాలని చెప్పారు కాని తన సర్టిఫికెట్స్ ను పరిశీలించకుండా పాఠశాల కరస్పాండెంట్ తో ఆరు లక్షల రూపాయలు లంచం తీసుకొన్నారు. అలాగే డి సి ఈ బి అకౌంట్లో ఉన్న డబ్బులు ఎస్జీటీ ట్రాన్స్ఫర్స్ విషయంలో ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఒక లక్ష రూపాయలు డి సి ఈ బి అకౌంట్లో లేకుండా వాడుకోవడం జరిగిందన్నారు డిస్సీ కొరకు విడుదలైన డబ్బులల్లో డి సి ఈ బి ద్వారా 95000 స్వాహా చేశారన్నారు. గత మార్చిలో జరిగిన ఓపెన్ పాఠశాల కోఆర్డినేటర్ సాంబశివరెడ్డి ద్వారా వివిధ సెంటర్స్ నుండి 25లక్షల రూపాయలు వసూలు చేసి డిఈఓ గారు తీసుకున్నారు. నగరంలో ప్లే స్కూల్ గుర్తింపు లేదంటూ నోటీసులు ఇచ్చి మూసివేయాలంటూ హుకం జారీ చేసి ఎం ఈ ఓ ఆఫీస్ సిబ్బంది ద్వారా వేలాది రూపాయలు లంచం తీసుకున్నారు. కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలను బెదిరిస్తున్నా లక్షలాది రూపాయలు వసూలు చేసుంటూ అనేక అవినీతి ఆక్రమణలు పాల్పడుతున్న కడప జిల్లా విద్యాశాఖ అధికారి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యసమితి సభ్యులు పవన్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిషోర్,రాజు,అలీ పి ఆర్ యస్ ఫ్ నగర కార్యదర్శి ప్రవీణ్, బాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు స్వీయరక్షణ,అప్రమత్తత ఎంతో అవసరం

**- అభయ భవిత సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ స్వాతి చక్రపాణి వెల్లడి**

**తంబళ్లపల్లి,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లిలోని స్థానిక కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం అభయ – భవిత పదిసూత్రాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అభయ – భవిత సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ స్వాతి చక్రపాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు స్వీయ రక్షణ,అప్రమత్తత ఎంతో అవసరమన్నారు. ఆపదలు వాటిల్లకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,సామాజిక పరిజ్ఞానం,విద్యార్థినుల దగ్గర ఉండవలసిన భద్రత సామాగ్రి గురించి,దుండగులు మన మీదికి అటాక్ చేస్తే ఎదుర్కొనే విధానాలను ప్రాక్టికల్ పద్ధతుల ద్వారా అభయ భవిత టీం తెలియజేశారు.ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా ఎంఈఓ సుబ్బరాయుడు విచ్చేసి సమాజంలో మహిళలకు భద్రత అవసరం ఉందని,ముందస్తుగా జాగ్రత్తలు పిల్లలకి నేర్పించడం మరింత అప్రమత్తంగా పిల్లలు ఉండగలుగుతారన్నారు. ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభయ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రిన్సిపల్ శ్రీమతి మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావని,వాటికి అవకాశం ఇవ్వకుండా తగు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండే విధానాలను తెలియజేసిన అభయ ఫౌండేషనుకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థులు,25 మంది ఉపాధ్యాయులు, ఎంఈఓ సుబ్బరాయుడు, ప్రిన్సిపాల్ శ్రీమతి,అభయ భవిత టీం పాల్గొన్నారు.



## చెత్తరహిత, ఆరోగ్యవంతమైన గ్రామ పంచాయతీలే లక్ష్యంగా స్వచ్ఛ రథం కార్యక్రమం..

### -గోపవరం మండల అభివృద్ధి అధికారి..



**గోపవరం మేజర్ న్యూస్:** గోపవర మండల పరిధిలోని చెత్తరహిత, ఆరోగ్యవంతమైన గ్రామ పంచాయతీ లే లక్ష్యంగా స్వచ్ఛ రథం కార్యక్రమాని ప్రవేశపెట్టినట్లుమండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్ అధికారి తెలిపారు. గోపవరం, మండలము పరిధిలోని గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రం గా వుండాలని దృడ సంకల్పముతో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని గల గ్రామముల యందు చెత్తరహిత, ఆరోగ్యవంతమైన గ్రామ పంచాయతీ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథం కార్యక్రమాన్నిప్రవేశాపెటారు అన్నారు. స్వచ్ఛ రథం వారానికి ఒక సారి గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వ్యర్ధ పదార్ధములను మీ వద్ద సేకరించి వాటి విలువ మేరకు నిత్యవసర సరుకులు ఇస్తారుఅన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామము పరిశుభ్రముగా ఉంటుంది ఎలాంటి అంటూ వ్యాదులు రాకుండా వుంటాయని ప్రజలకు అవగాహనకల్పించడము జరిగినది ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పరిధిలోని మండల అభివృద్ధి సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపేట భూకబ్జాలు రాజకీయ పార్టీలకు కళంకం: సిపిఎం పార్టీ



**ఖాజీపేట మేజర్ న్యూస్:** ఖాజీపేట మండలంలో గ్రామీణ ల్యాండ్ మాఫియా వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తోందని, ఇది రాజకీయ పార్టీలకు తీరని కళంకమని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) (సిపిఎం) జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఖాజీపేట సాయిబాబా గుడి ప్రాంగణంలో జరిగిన భూమిలేని పేదల "భూ సదస్సు"లో ఆయన మాట్లాడుతూ.. నాగసాని పల్లె, పుల్లూరు, చిమ్ములూరు, గాంధీనగర్, బాలానగర్, నాగపట్నం, పత్తూరు, బుడ్డాయి పల్లె, శెట్టివారిపల్లె, నంద్యాలం పేట గ్రామాల్లో సుమారు రెండువేల ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని తెలిపారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. అన్వేష్ మాట్లాడుతూ.. పేదల రక్షణ చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మార్పులు గ్రామీణ పేదలు, రైతులపై దాడిగా మారాయని విమర్శించారు. కార్యక్రమంలో బి. దస్తగిరి రెడ్డి, బి. జకరయ్య, దాసరి వెంకటేష్ పాల్గొన్నారు.

## లింగాల మండల ఎంఆర్ఓని కలసిన టీడీపీ నాయకులు



**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో) రామచంద్రుడు ని లింగాల మండల టిడిపి ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కొత్త బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, మండల అభివృద్ధికి పరిపాలన పరంగా పూర్తి సహకారం అందించాలని అయన కోరారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి ఎంఆర్వో తో మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అయన వివరించారు. ముఖ్యంగా భూ రికార్డుల సరిదిద్దడం, పట్టాదారు పాస్‌బుక్స్‌కు సంబంధించిన సమస్యలు, సాగునీటి కొరత, పంట నష్టాల నమోదు, రైతులకు ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా ఆయన చర్చించారు. రైతులకు కార్యాలయ స్థాయిలో త్వరితగతిన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనికి స్పందించిన ఎంఆర్వో రామచంద్రుడు మండల ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. రైతుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల నీటిసంఘం ఉపాధ్యక్షులు కరుణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, రమణ రెడ్డి, పరమేశ్వర రెడ్డి తదితరులు పాల్గొని ఎంఆర్వో ని కలిసి అభినందనలు తెలియజేశారు. మండల అభివృద్ధి, రైతు సంక్షేమం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని వారు కోరారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగామల్లెం కొండేశ్వర స్వామికి రికార్డు స్థాయి ఆదాయం

### -చైర్మన్ మల్లెం కొండయ్య, ఈవో రామలింగారెడ్డి



**గోపవరం మేజర్ న్యూస్:** బద్వేల్ నియోజకవర్గ పరిధిలో ని గోపవరం మండలంలో వెలిసియున్నమల్లెం కొండేశ్వర స్వామి ఆలయంలో గత ఏడాదికన్నా ఈ ఏడాది రికార్డు స్థాయి ఆదాయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గోపవరం మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ శ్రీ శ్రీ మల్లెం కొండేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి బద్వేలు మాజీ శాసన సభ్యురాలు కే విజయమ్మ గారి మార్గదర్శకత్వంలో నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి. ఏపీ డైరెక్టర్ వద్ది బోయిన ప్రసాద్



శ్రీ మల్లెం కొండేశ్వరస్వామి వారి దేవస్థానం, గోపవరం(మం॥) కడప జిల్లా.



రెడ్డి. ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగినట్లు దేవస్థానం చైర్మన్ మల్లెం కొండయ్య. ఈవో రామలింగారెడ్డి. పేర్కొన్నారు ఈ ఏడాది ఉత్సవాల సందర్భంగా గత ఏడాది కన్నా ఈ ఏడాది ఆలయానికి మొత్తం 5,27,071రూపాయి అధికంగా వచ్చిందని వారు తెలిపారు గత ఏడాది 16 లక్షల 99702 రూపాయలు రాగా ఈ ఏడాది 22 లక్షల 26,773 రూపాయలు వచ్చింది అంటే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 5,27,071 అధికంగా వచ్చిందని వారు తెలిపారు ఈ సందర్భంగా ఉత్సవాలు సక్రమంగా జరిగేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్ మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ బద్వేలు ఆర్డిఓ చంద్రమోహన్ రూరల్ సిఐ కృష్ణయ్య గోపవరం తహసిల్దారు జీవన్ చంద్రశేఖర్ ఎఫ్ ఆర్ ఓ నయీమ్ అలీ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మెడికల్ డిపార్ట్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పులివెందుల పట్టణంలో అక్రమ జూదం నిర్వహిస్తున్న వారిపై పోలీసుల చర్యలు

**పులివెందుల మేజర్ న్యూస్:** కడప జిల్లా ఎస్ పి సెల్ కె. నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గౌరవ పులివెందుల డిఎస్పి మురళి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 04.30 గంటల సమయంలో, పులివెందుల టౌన్ నగరిగుట్టలోని ఒక ప్రైవేట్ లాడ్జి సమీపంలో ఎస్సీ హాస్టల్ వెనుక భాగంలో ఉన్న కంపచెట్ల వద్ద ఖాళీ స్థలంలో కొంతమంది వ్యక్తులు "మంగతాయ్" అనే ఆటను డబ్బులు పందెంగా పెట్టి ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ మేరకు ట్రాఫిక్ సీఐ హాజీవలి మరియు పులివెందుల ట్రాఫిక్ పి.ఎస్ ఆధ్వర్యంలో సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని దాడి నిర్వహించారు. దాడి సమయంలో నిందితులు డబ్బులు పందెంగా పెట్టి జూదం ఆడుతూ పట్టుబడ్డారు. పోలీసులు నిందితుల వద్ద నుండి రూ.40,150/- నగదు మరియు 52 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. ఈ ఘటనపై అదే రోజు సాయంత్రం 05.15 గంటలకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో అరెస్టు చేయబడిన నిందితులు: ఆమూరు వెంకట శివా రెడ్డి, వయస్సు 33 సంవత్సరాలు, తండ్రి వెంకటస్వామి రెడ్డి, వృత్తి పెట్రోల్ బంక్ యజమాని, గాయత్రి కాలనీ, పులివెందుల టౌన్, వెట్టి అశోక్, పగడాల సాయి కుమార్, షేక్ సందాని, ఆమూరు రమేష్ రెడ్డి, పప్పూరి సాయి మునిశ్వర రెడ్డి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పులివెందుల పట్టణంలో అక్రమ జూద కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ప్రజలకు తెలియజేయడమైనది.